**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 84 | మంగళవారం, అక్టోబర్ 22, 2024 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2




# సహించేది లేదు..

## చట్టాన్ని చేతిలోకి తీసుకునేవారిపై కఠిన చర్యలు..

## భావోద్వేగాలు రెచ్చగొట్టాలని కొందరి ప్రయత్నం

**శాంతిభద్రతలు ఉంటేనే పెట్టుబడులు వస్తాయి.. ఈ విషయంలో రాజీ లేని కృషి చేస్తున్న పోలీసులు**

**అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం.. విధినిర్వహణలో మృతిచెందే కానిస్టేబుల్..**

**కుటుంబానికి కోటి పరిహారం, ఐపీఎసకు 2కోట్లు**

**పోలీస్ అమరవీరుల సంస్మరణదినోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ వ్యాఖ్యలు**

**మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఏర్పాటుకు ఉత్తర్వులు.. శంకుస్థాపన చేసిన సీఎం**

హైదరాబాద్, అక్టోబరు 21 : నేరాలకు పాల్పడే వారిని తామే శిక్షించాలని కొందరు ప్రయత్నిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అది సరైంది కాదని, అందుకోసం పోలీస్ వ్యవవస్థ ఉందని చెప్పారు. చట్టాన్ని చేతిలోకి తీసుకునే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. కొందరు భావోద్వేగంతో, ఉన్మాదంతో మందిరాలపై, మసీదులపై దాడి చేసి.. రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముత్యాలమ్మ గుడిలో జరిగిన ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి బాధ్యులను అరెస్ట్ చేశారని గుర్తు చేశారు. తప్పిదాలకు పాల్పడే వారిని ఏ మాత్రం ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. సోమవారం గోషామహల్ పోలీస్ స్టేడియంలో జరిగిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలకు సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయారు. పోలీస్ అమర వీరుల స్తూపానికి నివాళు లర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో 140 కోట్ల మంది ప్రజలు గుండెలపై చేయి వేసుకొని ప్రశాంతంగా నిద్ర పోతున్నారంటే దానికి కారణం పోలీసులేనన్నారు. ఏ రాష్ట్రమైనా అభివృద్ధి పథంలో ముందుకెళ్లాలంటే శాంతిభద్రతలు అత్యంత కీలకమని, శాంతిభద్రతలు లేకపోతే పెట్టుబడులు రావని అన్నారు. తెలంగాణ పోలీసులు శాంతిభద్రతల విషయంలో రాజీ పడటం లేదని అభినందించారు. కేఎస్ వ్యాస్, పరదేశి నాయుడు, ఉమేషచంద్ర, కృష్ణప్రసాద్ వంటి వందలాది మంది పోలీసు అధికారులు అమరులై శాంతిభద్రతలను కాపాడటంలో స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు.

### ఆర్థికసాయంతో ఆదుకుంటాం..

పోలీస్ అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, తగిన ఆర్థికసాయం అందించి ఆదుకుంటుందని సీఎం భరోసా ఇచ్చారు. విధినిర్వహణలో అమరులయ్యే పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులకు.. కానిస్టేబుల్ నుంచి ఏఎస్సై వరకు కోటి రూపాయలు, ఎస్సై, ఇన్‌స్పెక్టర్‌కు రూ.1.25 కోట్లు, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీలకు రూ.1.50 కోట్లు, ఎస్పీ, ఆపై స్థాయి ఐపీఎస్ కుటుంబాలకు రూ.2 కోట్ల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. శాశ్వత అంగవైకల్యం ఏర్పడితే కానిస్టేబుల్ నుంచి ఏఎస్సై వరకు రూ.50 లక్షలు, ఎస్సై, ఇన్‌స్పెక్టర్, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీలకు రూ.60 లక్షలు, ఎస్పీ, ఆ పైస్థాయి ఐపీఎసలకు కోటి రూపాయల సహాయం అందిస్తామన్నారు. తాత్కాలిక వైకల్యం బారిన పడే సిబ్బందిలో కానిస్టేబుల్ నుంచి అడిషనల్ ఎస్పీ స్థాయి వరకు రూ.10 లక్షలు,

(మిగతా 2వ పేజీలో)



# 'దీపం'తో దీపావళి!

## 31 నుంచే ఉచిత గ్యాస్ సిలిండర్లు.. 24 నుంచి బుకింగ్‌కు ఏర్పాట్లు

**'సూపర్ 6' హామీల అమలుకు శ్రీకారం.. అర్హులందరికీ పథకం అందేలా చర్యలు**

**ప్రతి నాలుగు నెలలకు ఒకటి.. డెలివరీ తీసుకున్న రెండు రోజుల్లో**

**ఖాతాల్లో సిలిండర్ సబ్సిడీ మొత్తం జమ.. పథకం అమలుకు ఏటా 2,684 కోట్లు**

**అధికారులు, కంపెనీలతో సీఎం సమీక్ష.. మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం : చంద్రబాబు**

అమరావతి, అక్టోబరు 21 : 'సూపర్ సిక్స్'లో తొలి హామీ అమలుకు ముహూర్తం కుదిరింది. దీపావళి కానుకగా పేదల వంటిళ్లలో 'దీపం' వెలిగించాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. అర్హులైన వారికి ఏటా మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చే పథకాన్ని దీపావళి నుంచి ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇదివరకే ప్రకటించారు. ఈ పథకం అమలు, విధివిధానాలపై సోమవారం సచివాలయంలో పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, ఆ శాఖ ఉన్నతాధికారులు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం, హిందూస్థాన్ పెట్రోలియం ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. ఉచిత గ్యాస్ సిలిండర్లను ఈనెల 24 నుంచే బుకింగ్ చేసుకునేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈనెల 31న దీపావళి పండుగ రోజున లబ్ధిదారులకు పంపిణీ ప్రారంభిస్తామన్నారు. గ్యాస్ సిలిండర్

(మిగతా 2వ పేజీలో)



# గ్రూప్-1 వాయిదాకు సుప్రీం నిరాకరణ..

**పరీక్షల వాయిదా, జీవో 29 రద్దు పిటిషన్‌పై జోక్యం చేసుకోం**

**అభ్యర్థులు పరీక్షా కేంద్రాల వద్ద ఉండగా స్టే ఇవ్వలేం**

**పిటిషనర్లకు తేల్చిచెప్పిన సర్వోన్నత న్యాయస్థానం**

**ఫలితాలకు ముందే విచారణ పూర్తికి హైకోర్టుకు ఆదేశం**

న్యూఢిల్లీ, అక్టోబరు 21 : తెలంగాణలో గ్రూప్-1 పరీక్షల వాయిదా, జీవో రద్దుపిటిషన్‌పై జోక్యం చేసుకోలేమని, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ఫలితాల వెల్లడికి ముందే విచారణను ముగించాలని తెలంగాణ హైకోర్టును ఆదేశించింది. తమ తుది తీర్పునకు లోబడే నియామకాలు జరపాల్సి ఉంటుందంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల్లో స్పష్టంగా వెల్లడించిన విషయాన్ని సుప్రీం ధర్మాసనం గుర్తుచేసింది. తెలంగాణలో గ్రూప్-1 పరీక్షలను వాయిదా వేయాలని, జీవో 29ని రద్దు చేయాలని కోరుతూ పోగుల రాంబాబు అనే అభ్యర్థి గత శుక్రవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పరీక్షల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించట్లేదని, ప్రభుత్వం తెచ్చిన జీవో వల్ల తాము నష్టపోతున్నామని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంతోపాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఇందులో ప్రతివాదులుగా చేర్చారు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం సోమవారం ఈ పిటిషన్‌ను విచారించింది. ఇప్పటికే అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారని, ఇలాంటి సమయంలో స్టే ఎలా ఇస్తామని ప్రశ్నించింది. ఇప్పుడు స్టే ఇవ్వడం

(మిగతా 2వ పేజీలో)

# పల్లెలకివ్వకుండా ప్యాలెస్‌కు 500 కోట్లా?

**అవి మంచినీటికి కేటాయిస్తే బావుండేది..**

**జగన్ సర్కారుపై డిప్యూటీ సీఎం ఫైర్**

**డయేరియా ప్రబలిన గుర్లలో పర్యటన..**

**మృతుల కుటుంబాలకు భరోసా..**

**సొంతంగా రూ.లక్ష సాయం ప్రకటన**

**కలుషిత నీటితో పది మంది చనిపోవడం బాధాకరం**

**గత ఐదేళ్లలో ఆర్థిక సంఘం, పంచాయతీల డబ్బు దారిమళ్లించారు**

**పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం చేశారు..**

**ఆ ప్రభుత్వంపై నెట్టేసి బాధ్యత నుంచి తప్పించుకోం**

**సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టిపెట్టారు..**

**నివేదిక రాగానే ఎక్స్‌గ్రేషియాపై నిర్ణయం: పవన్**

**రుషికొండ ప్యాలెస్‌ను సందర్శించిన డిప్యూటీ సీఎం**





## తప్పుడు ప్రకటనలతో

# సీఎం స్థాయి తగ్గించకు

**బిడ్డ పుట్టక ముందే కుల్ల కుట్టినట్లు రేవంత్ మాటలు**

**పునరుజ్జీవం పేరుతో ప్రజాధనం లూటీ: హరీశ్‌రావు**



# డైట్, కాస్మెటిక్ చార్జీలు 40% పెంపు?

**ఉన్నతాధికారుల కమిటీ సిఫారసు.. డిప్యూటీ సీఎం భట్టికి నివేదిక అందజేత**

**26న క్యాబినెట్ భేటీలో నిర్ణయం?.. 16 ఏళ్ల తర్వాత కాస్మెటిక్ చార్జీల పెంపు**

**రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాలు, హాస్టల్ విద్యార్థులకు వర్తింపు**

# సహించేది లేదు..

ఎస్పీ, ఆపైస్థాయి ఐపీఎసలకు రూ.12 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారు. ఇటీవల విధినిర్వహణలో మృతి చెందిన సీనియర్ ఐపీఎస్ రాజీవ్‌రతన్ కుమారుడికి గ్రేడ్-2 ఉద్యోగం, కమాండెంట్ మురళీ కుటుంబ సభ్యులకు డిప్యూటీ ఎమ్మార్వో ఉద్యోగం ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు.

**సమాజానికి రోల్‌మోడల్‌గా ఉండాలి..**

సమాజానికి పోలీసులు ఆదర్శంగా నిలవాలని సీఎం రేవంత్ సూచించారు. విధినిర్వహణలో సహనం కోల్పోతే కొత్త సమస్యలు వస్తాయన్నారు. 99 శాతం మంది నిబద్ధతతో పనిచేసి ఎక్కడో ఒక శాతం మంది తప్పు చేసినా.. మొత్తం పోలీస్ వ్యవస్థను వేలెత్తి చూపిస్తారని చెప్పారు. అలాంటి పరిస్థితి రానివ్వద్దన్నారు. పోలీసులు ఆత్మగౌరవంతో బతకాలని, ఎదుటివారు చులకనగా మాట్లాడే అవకాశం ఇవ్వొద్దని సూచించారు. పోలీసలకు ఎలాంటి లోటు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఉన్నతాధికారులు పోలీస్ సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఎస్ఐబీ, గ్రేహౌండ్స్ లాంటి సంస్థలను ఏర్పాటు చేసి.. తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. మొహర్రం, బక్రీద్, క్రిస్మస్, వినాయక చవితి, హనుమాన్ జయంతి వంటి ఉత్సవాల సమయంలో మౌలిక సదుపాయాలు లేకపోయినా పోలీసులు అద్భుతంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. ఇటీవల జరిగిన పోలీస్ నియామకాల్లో ఉన్నత విద్యనభ్యసించిన వారు కానిస్టేబుళ్లు, ఎస్సైలుగా చేరారని, గొప్ప లక్ష్యం కోసం యువత పోలీస్ ఉద్యోగంలో చేరుతున్నారని తెలిపారు. పోలీసులు బాధితులతో ఫ్రెండ్లీగా ఉంటూ నేరస్తులతో కఠినంగా వ్యవహరించాలన్నారు.

**పంజాబ్‌లో విపత్కర పరిస్థితులు..**

పంజాబ్‌లో యువత డ్రగ్స్‌కు బానిస అయ్యారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డ్రగ్స్ విషయంలో ఆ రాష్ట్రం విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటోందన్నారు. తెలంగాణలో గత పదేళ్లలో గంజాయి, హెరాయిన్, కొకైన్ వంటి డ్రగ్స్ వినియోగం పెరిగిందని, రాష్ట్రంలో గంజాయి సాగు లేకపోయినా.. పొరుగు రాష్ట్రాల నుంచి తీసుకువస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల కట్టడికి తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరోను ఏర్పాటు చేశామని తెలిపారు. హైదరాబాద్‌లో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఫిజికల్ పోలీసింగ్‌తోపాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) టెక్నాలజీని ఉపయోగించుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులకు సీఎం సూచించారు. నేరగాళ్లు ఇప్పుడు సరికొత్త పద్ధతుల్లో వస్తున్నారని, సైబర్ నేరాల బారిన పడుతున్న వారిలో చదువుకున్నవారే ఎక్కువగా ఉంటున్నారని చెప్పారు. సైబర్ నేరాల కట్టడిలో తెలంగాణ పోలీసుల కృషిని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అభినందించారని గుర్తు చేశారు. కాగా, గత ఫిబ్రవరిలో కూంబింగ్ ఆపరేషన్‌లో మృతి చెందిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ ఆది ప్రవీణ్ కుటుంబాన్ని గోషామహల్ స్టేడియంలో సీఎం రేవంత్ పరామర్శించారు. తగినవిధంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన విశ్రాంత ఐపీఎస్ అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి



మర్యాదపూర్వకంగా కలిశారు. వారు కూర్చున్న వేదిక వద్దకు సీఎం స్వయంగా వెళ్లి మాట్లాడారు. కాగా ఈ సందర్భంగా స్టేడియంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదానం చేసిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు.

**సీఎంకు పోలీస్ సంఘం కృతజ్ఞతలు..**

పోలీస్ అమరుల కుటుంబాలను ఆదుకునేం దుకు ప్రభుత్వం గతంలో ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని భారీగా పెంచడం పట్ల పోలీస్ అధికారుల సంఘం కృతజ్ఞతలు తెలిపింది. సీఎం నిర్ణయం పోలీస్ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.గోపిరెడ్డి తెలిపారు.

**యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ భవనానికి శంకుస్థాపన**

పోలీసులు, పోలీసు అమరవీరుల కుటుంబాల పిల్లలకు, ఇతర యూనిఫామ్ సర్వీసు శాఖల ఉద్యోగుల పిల్లల కోసం ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా మంచిరేవుల గ్రామంలో 'యంగ్ ఇండియా పోలీస్ స్కూల్'ను ఏర్పాటు చేయనుంది. ఈ స్కూల్ ఏర్పాటుకు ప్రాథమికంగా అనుమతిస్తూ హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలు, ప్రమాణాలు, నివాస సౌకర్యాలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌తో పోలీసు పిల్లల కోసం ఒక ప్రత్యేక గురుకుల విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలంటూ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస(డీజీపీ) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఈ స్కూల్ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఈ పాఠశాల భవనానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. మంచిరేవులలో గ్రేహౌండ్స్ విభాగానికి చెందిన భూమిలో 50 ఎకరాల విస్తీర్ణంలో ఈ పాఠశాలను నిర్మించనున్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ పాఠశాల అందుబాటులోకి వస్తుంది. మొదటగా 5 నుంచి 8వ తరగతి వరకు తరగతులు నిర్వహిస్తారు. ఆ తర్వాత ఆ పై తరగతులు ప్రారంభమవుతాయి. పోలీసతోపాటు యూనిఫాం సర్వీసులైన అగ్నిమాపక శాఖ, ఇతర విభాగాల్లో పనిచేసి వారి పిల్లలకు యంగ్ ఇండియా స్కూల్‌లో చదువుకునే అవకాశం కల్పించనున్నారు. ఇందులో 15 శాతం స్థానిక పిల్లలకు కూడా అవకాశం కల్పిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, అదనపు డీజీపీ మహేష్ భగవత్, గ్రేహౌండ్స్ చీఫ్ స్టీఫెన్ రవీంద్ర, సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, ఐజీ రమేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 'దీపం'తో దీపావళి!

డెలివరీ సమయంలో సిలిండర్ ధరను చెల్లించాల్సి ఉంటుంది. అందులో కేంద్ర ప్రభుత్వం తన రాయితీ రూ.25ను లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుంది. మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజుల్లోనే లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుంది. వెరసి... వారికి సిలిండర్ పూర్తి ఉచితంగా లభిస్తుంది. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికీ ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని పారదర్శకంగా వర్తింపజేయాలని, విమర్శలు లేకుండా చూడాలని చంద్రబాబు స్పష్టం చేశారు.

**'సూపర్ సిక్స్' హామీ...**

మహిళలకు ఇంటిఖర్చులు తగ్గించేందుకు ఉమ్మడిరాష్ట్రంలో 'దీపం' పథకం అమలులోకి తెచ్చామని, ఇప్పుడు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల ద్వారా వారికి ఎంతో మేలు జరుగుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. "దీపం పథకం దీపావళి పండుగకు ఇళ్లల్లో వెలుగులు తెస్తుంది. వంట గ్యాస్ కోసం ఖర్చు చేసే డబ్బులను గృహిణులు ఇతర అవసరాలకు వాడుకోవచ్చు. అందుకే ఆర్థిక సమస్యలున్నా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి శ్రీకారం చుట్టాం" అని ముఖ్యమంత్రి తెలిపారు. అంతకుముందు.. ఈ పథకం అమలుకు తీసుకున్న చర్యలపై పౌరసరఫరాల శాఖ కార్యదర్శి జి.వీరపాండియన్ ముఖ్యమంత్రికి వివరించారు. ప్రతి 4నెలలకు ఒకటి చొప్పున ఉచిత సిలిండర్ తీసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. "ప్రస్తుతం సిలిండర్ ధర రూ.876. కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ రూ.25పోనూ.. మిగిలిన రూ.851 పూర్తి రాయితీతో ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు తీసుకోవచ్చు. ఈ పథకంతో రాష్ట్ర ప్రభుత్వంపై ఏటా రూ.2,684 కోట్ల భారం పడుతుంది" అని వివరించారు.

## గ్రూప్-1 వాయిదాకు సుప్రీం నిరాకరణ..

అభ్యర్థులను గందరగోళానికి గురిచేస్తుందని వ్యాఖ్యానించింది. కాగా.. పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్.. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పునకు పూర్తి విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో 29ని తీసుకొచ్చిందని పేర్కొన్నారు. "పద్నాలుగేళ్ల తర్వాత.. తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారిగా.. రాష్ట్రంలో గ్రూప్-1 పరీక్ష జరుగుతోంది. అభ్యర్థులు సుదీర్ఘకాలంగా ఈ ఉద్యోగంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఈ ప్రక్రియ పూర్తయితే.. ఇప్పట్లో మళ్లీ గ్రూప్-1 భర్తీ జరగదు. అభ్యర్థులు ఈ సువర్ణావకాశాన్ని కోల్పోతే వారికి తీరని నష్టం జరిగినట్టే. కాబట్టి జీవో 29పై స్పష్టత వచ్చే వరకూ పరీక్షలు నిర్వహించొద్దు. వాయిదా వేయాలి" అని ధర్మాసనాన్ని కోరారు. దీనికి సీజేఐ.. "స్వయంప్రతిపత్తి కలిగిన పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను పరీక్షలు వాయిదా వేయాలని ఎలా ఆదేశించగలం?" అని ప్రశ్నించారు. ఇది అసాధారణమైన విషయమని వ్యాఖ్యానించారు. సిబల్ మాత్రం.. ఇది వేలాది మంది జీవితాలకు సంబంధించిన విషయమంటూ పరీక్ష వాయిదాకు పట్టుబట్టారు. ఎస్సీ, ఎస్టీ వర్సెస్ భూపేంద్ర యాదవ్ కేసులోని తీర్పు వివరాలను ధర్మాసనానికి అందించారు. అయినప్పటికీ.. ధర్మాసనం ఆయన వాదనలతో ఏకీభవించలేదు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఎలా ఆపగలమని మరోసారి ప్రశ్నించింది.

**పిటిషన్ తిరస్కరణ..**

తెలంగాణ గ్రూప్-1 పరీక్షకు సంబంధించి హైకోర్టులో విచారణ జరుగుతోందని ప్రభుత్వం తరఫు సీనియర్ అడ్వొకేట్ నిరంజన్ రెడ్డి ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. గత నెల 31న ఈ కేసు హైకోర్టు ముందు విచారణకు వచ్చిందని.. టీజీపీఎస్సీ ఇప్పటికే ఈ కేసులో హైకోర్టు ముందు కౌంటర్ ఫైల్ చేసిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తమ వాదలను కౌంటర్ రూపంలో అందజేసేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. గ్రూప్-1 నియామక ప్రక్రియ పూర్తికి ఎంత సమయం పడుతుందని హైకోర్టు ప్రశ్నించగా.. పరీక్షలు నిర్వహించి, ఫలితాలు ప్రకటించేందుకు మరో మూడు నెలలు పడుతుందని టీజీపీఎస్సీ తెలిపిందని వెల్లడించారు. ఆ సమయంలో సిబల్ కలుగజేసుకుని.. మూడు నెలల సమయం పడుతుంది కాబట్టివెంటనే విచారణ చేపట్టాలని కోరగా, అందుకు ధర్మాసనం నిరాకరించింది. ఇప్పుడు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం సరికాదని పునరుద్ఘాటించింది. హైకోర్టులో తదుపరి విచారణ నవంబర్ 20న ఉన్నందున, ఫలితాల కంటే ముందే విచారణను ముగించాలని హైకోర్టును ఆదేశించి.. ఈ పిటిషన్‌ను తిరస్కరిస్తున్నట్టు పేర్కొంది.



## డైట్, కాస్మెటిక్ చార్జీలు 40% పెంపు?

**ఉన్నతాధికారుల కమిటీ సిఫారసు.. డిప్యూటీ సీఎం భట్టికి నివేదిక అందజేత**

**26న క్యాబినెట్ భేటీలో నిర్ణయం?.. 16 ఏళ్ల తర్వాత కాస్మెటిక్ చార్జీల పెంపు**

**రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాలు, హాస్టల్ విద్యార్థులకు వర్తింపు**

**7,65,705 మంది విద్యార్థులకు లబ్ధి**

హైదరాబాద్, అక్టోబరు 21 : రాష్ట్రంలోని గురుకుల విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల నెలవారీ డైట్, కాస్మెటిక్ చార్జీలు పెరగనున్నాయి. ఇవి దాదాపు 40 శాతం మేర పెరిగే అవకాశాలున్నాయి. దీనివల్ల 7.65 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది. చార్జీల పెంపు కోసం ప్రభుత్వం నియమించిన ఉన్నతాధికారుల కమిటీ సోమవారం సచివాలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు నివేదికను సమర్పించింది. ప్రస్తుతమున్న చార్జీలకు అదనంగా 40 శాతం మేర పెంచాలంటూ కమిటీ సిఫారసు చేసింది. దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. 26న జరిగే క్యాబినెట్ సమావేశంలో కమిటీ నివేదికపై చర్చించి నిర్ణయం తీసుకోవచ్చని సమాచారం. నిజానికి సంక్షేమ హాస్టళ్లు, గురుకుల విద్యార్థుల కాస్మెటిక్ చార్జీలు 16 ఏళ్ల నుంచి , డైట్ చార్జీలు ఏడేళ్ల నుంచి పెరగడం లేదు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం వీటి గురించి పెద్దగా పట్టించుకోలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత... ఈ చార్జీలను పెంచాలంటూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం తదితరులు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టికి విజ్ఞప్తి చేశారు. సీఎం సూచన మేరకు డిప్యూటీ సీఎం భట్టి ఈ నెల 17న బీసీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం అధ్యక్షతన ఉన్నతాధికారుల కమిటీని ఏర్పాటు చేశారు. డైట్, కాస్మెటిక్ చార్జీల పెంపు కోసం ఈ కమిటీ పలు అంశాలను పరిశీలించింది. గత ప్రభుత్వం కాస్మెటిక్ చార్జీలపై నియమించిన కమిటీ 2023, మార్చి 1న ఇచ్చిన నివేదికను కూడా పరిశీలించింది. 2022, ఫిబ్రవరి 22న మహిళా శిశు సంక్షేమ శాఖ.... దివ్యాంగుల వసతి గృహాల్లోని విద్యార్థులకు పెంచిన డైట్ చార్జీలను పరిగణనలోకి తీసుకున్నది. అన్నీ పరిశీలించి 40 శాతం మేర నెలవారీ కాస్మెటిక్ , డైట్ చార్జీలను పెంచాలంటూ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఈ చార్జీలను పెంచడం వల్ల రాష్ట్రంలోని గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లోని 7,65,705 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని కమిటీ వివరించింది.

# పల్లెలకివ్వకుండా ప్యాలెస్‌కు 500 కోట్లా?

**గత ఐదేళ్లలో ఆర్థిక సంఘం, పంచాయతీల డబ్బు దారిమళ్లించారు**

**పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం చేశారు.. ఆ ప్రభుత్వంపై నెట్టేసి బాధ్యత నుంచి తప్పించుకోం**

**సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టిపెట్టారు.. నివేదిక రాగానే ఎక్స్‌గ్రేషియాపై నిర్ణయం: పవన్**



విజయనగరం, అక్టోబరు 21 : 'రుషికొండలో ప్యాలెస్‌లు కట్టడానికి 500 కోట్లు ఖర్చుచేశారు. కానీ... గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, మంచినీటి సరఫరా కోసం నిధులిచ్చేందుకు మాత్రం నాటి వైసీపీ పాలకులకు మనసు రాలేదు. ఆ నిధులు సద్వినియోగం చేసుకుని ఉంటే ఇలాంటి పరిస్థితులు వచ్చి ఉండేవి కాదు' అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. డయేరియా ప్రబలిన విజయనగరం జిల్లా గుర్ల గ్రామంలో సోమవారం ఆయన పర్యటించారు. ఆ తర్వాత కలెక్టరేట్‌లో ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి, అక్కడే మీడియాతో మాట్లాడారు. ప్రజలకు సురక్షితమైన తాగునీరు ప్రాథమిక హక్కు అని, గుర్లలో డయేరియాతో 10 మంది వరకు చనిపోవడం బాధాకరమని అన్నారు. మృతుల సంఖ్య విచారణలో తెలుస్తుందన్నారు. గత ప్రభుత్వాలు చేసిన తప్పిదాలను వారసత్వంగా తీసుకోకూడదని, ఇప్పుడు ఎవరినీ నిందించే సమయం కాదని తెలిపారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. ఈ సమస్యను లోతుగా విశ్లేషిస్తే.. గత ఐదేళ్లు ప్రభుత్వం పంచాయతీ నిధులు సద్వినియోగం చేయలేదని, పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ధ్వజమెత్తారు. అలాగని గత ప్రభుత్వం మీద నెట్టేసి తాము బాధ్యతల నుంచి తప్పుకోలేదన్నారు. గుర్ల ఘటనపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారని, ఇందుకోసం సీనియర్ ఐఏఎస్ అధికారి విజయానంద్‌ను నియమించార ని, దీనిపై ఆయన నివేదిక ఇస్తారని చెప్పారు. ఆ తర్వాత మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియాపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. తాను మానవతా కోణంలో మృతుల కుటుంబాలకు రూ.లక్ష చొప్పున సాయం అందిస్తానని ప్రకటించారు. ఇటీవల గుడివాడలోని వెలుగొండలో పల్లె పండగలో కలుషిత నీటి సమస్యపై ప్రజలు చెప్పారని, వెంటనే నీటి పరీక్షలు జరిపించి నిధులు కేటాయించామని చెప్పారు. గుర్లలో చంపావతి తాగునీటి సోర్స్ పాయింట్ పరిశీలించామని, ఒక లైన్ గుర్లకు.. మరో లైన్ గరివిడికి వెళ్తున్నాయని, గుర్ల వెళ్లే లైన్‌లో నీరు కలుషితమైనట్లు ప్రాథమికంగా అంచనాకు వచ్చినట్లు చెప్పారు. ఉత్తరాంధ్రలో వాగులు, గెడ్డలను పరిశుభ్రంగా ఉండేలా చేస్తామన్నారు. ఈ నెల 18వ తేదీన జలజీవన్ మిషన్ పనులకు సంబంధించి రూ.580 కోట్లు విడుదల అయ్యాయని, ఆ నిధులను పూర్తి స్థాయిలో వినియోగిస్తున్నామని తెలిపారు. జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు కిమిడి కళా వెంకట్రావు, కోళ్ల లలిత కుమారి, పూసపాటి అదితి గజపతిరాజు, లోకం మాధవి, జిల్లా కలెక్టర్ బీఆర్ అంబేద్కర్, మన్యం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**పీహెచ్‌సీలో వైద్యసేవలపై పవన్ ఆరా**

డిప్యూటీ సీఎం పవన్ చంపావతి నదిలోని పంపుహౌస్‌ను కూడా పరిశీలించారు. అక్కడి నుంచి గుర్ల పీహెచ్‌సీకి వచ్చి డయేరియా బాధి తులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆరుగురు బాధితుల వద్దకు వెళ్లి పరామర్శించారు. అక్కడి నుంచి గ్రామంలోకి వెళ్లారు. రామమందిరం వద్ద ఉన్న కలిశెట్టి సీతమ్మ ఇంటి వద్దకు వెళ్లారు. బాధితులు, మృతుల కుటుంబ సభ్యులను అక్కడకు పిలిపించి మాట్లాడారు. ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. తాను సొంతంగా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు.

**దివ్యాంగురాలికి పవన్ భరోసా**

విజయనగరం అక్టోబరు 21 : గుర్ల గ్రామానికి వచ్చిన డిప్యూటీ సీఎం పవన్‌ను కలిసేందుకు విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం మెయిద గ్రామానికి చెందిన దివ్యాంగురాలు బి.రమాదేవి మండుటెండలో రోడ్డుపక్కన కూర్చుంది. ఆమెను చూసి కారు ఆపిన పవన్ సమస్య తెలుసుకున్నారు. తనకు రూ.6 వేలు మాత్రమే ఫించన్ ఇస్తున్నారని, 90 శాతం వైకల్యం ఉన్నవారికి రూ.15 వేలు ఇవ్వాల్సి ఉందని రమాదేవి కోరింది. అధికారుల తో మాట్లాడతానని పవన్ ఆమెకు భరోసా ఇచ్చారు.

## జయశంకర్ వర్సిటీలో అదనంగా 200 సీట్లు

హైదరాబాద్/రాజేంద్రనగర్, అక్టోబరు 21 : ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక కోటా కింద అదనంగా 200 సీట్లను బీఎస్సీ(ఆనర్స్) వ్యవసాయ కోర్సులో పెంచుతున్నట్లు వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య ప్రకటించారు. ఈ సీట్లను కౌన్సెలింగ్ ద్వారానే భర్తీ చేస్తామని సోమవారం ప్రకటనలో వెల్లడించారు. ప్రస్తుతం ప్రత్యేక కోటాలో ఉన్న బీఎస్సీ(ఆనర్స్) వ్యవసాయ కోర్సుకు 4 ఏళ్లకు కలిపి రూ. 10 లక్షల ఫీజు ఉండగా... దాన్ని రూ. 5 లక్షలకు తగ్గించినట్లు తెలిపారు. అలాగే ప్రవేశ సమయంలో ఒకేసారి రూ. 3 లక్షలు



చెల్లించాలనే నిబంధన ఉండగా.. దానిని రూ. 65 వేలకు తగ్గించినట్లు వెల్లడించారు. పెంచుతున్న సీట్ల వివరాలను యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో రెండు, మూడు రోజుల్లో అందుబాటులో ఉంచుతామని వివరించారు. ప్రస్తుతం వ్యవసాయ వర్సిటీ వీసీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య... సోమవారం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను మర్యాద పూర్వకంగా కలిశారు.

## తప్పుడు ప్రకటనలతో సీఎం స్థాయి తగ్గించకు

**బిడ్డ పుట్టక ముందే కుల్ల కుట్టినట్లు రేవంత్ మాటలు**

**పునరుజ్జీవం పేరుతో ప్రజాధనం లూటీ: హరీశ్‌రావు**



హైదరాబాద్, అక్టోబరు 21 : ఉద్యోగాల భర్తీ గురించి వివరాలు కావాలంటే ఆర్థిక శాఖ నుంచి తెప్పించుకో తప్పుడు ప్రకటనలు చేస్తూ ముఖ్యమంత్రికి ఉండే స్థాయిని తగ్గించకని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఇచ్చిన 30 వేల ఉద్యోగాల నోటిఫికేషన్లకు నియామకపత్రాలు ఇచ్చి డబ్బా కొట్టుకుంటున్నావ్ అంటూ సీఎంను ఎద్దేవా చేశారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో సీఎం ప్రకటించడాన్ని హరీశ్‌రావు తప్పుబట్టారు. సీఎం వంద సార్లు చెప్పినంత మాత్రాన అబద్ధాలు నిజమైపోవని తెలుసుకోవాలని సోమవారం ఒక ప్రకటనలో సూచించారు. గ్రూప్-1 విషయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఆకాంక్షలను కాలరాస్తూ కర్కశంగా, కఠినంగా వ్యవహరించిన రేవంత్‌ను తెలంగాణ సమాజం క్షమించదని, నిరుద్యోగులను లాఠీలతో కొట్టి, అరెస్టులు చేసిన సీఎం వైఖరిని విస్మరించదని పేర్కొన్నారు. ఉద్యోగాల ఆశచూపి మోసంచేసి అధికారంలోకి వచ్చిన మీకు నిరుద్యోగులే బుద్ధి చెబుతారని హరీశ్‌రావు హెచ్చరించారు. మూసీపై పూటకో మాట మాట్లాడుతున్న సీఎంను చూసి ఊసరవెల్లి కూడా సిగ్గు పడుతోందని ఎద్దేవా చేశారు. పలు సందర్భాల్లో బిడ్డ పుట్టక ముందే కుల్ల కుట్టినట్లు డీపీఆర్ లేకుండా లక్షన్నర కోట్లు ఖర్చవుతుందని చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లుతుందని విమర్శించారు. మూసీ పేరుతో ప్రజాధనం లూటీ చేయాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రను బట్టబయలు చేస్తామని హరీశ్‌రావు హెచ్చరించారు.



## గంగారం లో ఘనంగా కొమురం భీమ్ 84 వ వర్ధంతి వేడుకలు

మహబూబాబాద్ జిల్లా జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం అక్టోబర్ 21 గంగారం మండల కేంద్రములో గల జీపీఎస్ మోడల్ పాఠశాలలో కొమురం భీమ్ 84వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అమరుడు ఆదివాసీ వీరుడు కొమరం భీమ్ కు నివాళులు అర్పించారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముడిగా రామచందర్ మాట్లా డుతూ. కొమరం భీమ్ నిజాం నవాబుల పాలనలో నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేసిన గొప్ప యోధుడు అని జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో పోరాటం చేసి ఆదివాసులను ఏకం చేసి తమకు రావసిన హక్కుల కోసం రిజర్వేషన్ కోసం చేసిన పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్నాము.అని 1/70చట్టం పేసా చట్టం వంటివి కొమరం భీమ్ ఆశయాలు నెరవేర్చే దిశగా ఉద్యమాలు చేయవలసిన అవసరం ఉంది అని అన్నారు.ఈ విద్యార్థులు ఉపాధ్యాయులు జెజ్జరి వెంకటేశ్వర్లు చుంచ రమాదేవి లు పాల్గొన్నారు.





## పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించిన ఎస్సై

జన సముద్రం న్యూస్ అక్టోబర్ 22 (హుజూర్నగర్ కాన్స్టెన్సీ రిపోర్టర్ అల్వాల రవికుమార్) హుజూర్నగర్ పట్టణంలోని అమరవీరుల దినోత్సవం ఫ్లాగ్ డే సందర్భంగా శాంతి స్తూపం వద్ద పోలీస్ అమరవీరులకు నివాళులర్పించిన స్థానిక ఎస్సై ముత్తయ్య మరియు మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి మున్సిపల్ వైస్ చైర్మన్ కోతిసంపత్ రెడ్డి హుజూర్నగర్ నియోజకవర్గ మైనార్టీ ప్రెసిడెంట్ షేక్ సైదా హుజూర్నగర్ గౌడ్ సొసైటీ ప్రెసిడెంట్ వల్లపు దాసు కృష్ణా గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ అమర వీరుల కుటుంబాలను తెలంగాణ ప్రభుత్వం ఆదుకుంటుందని వారి యొక్క సేవలు విధులు వలనే రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ కాపాడుకోగలుగుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జక్కుల మల్లయ్య హుజూర్నగర్ పిఏసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్ యాదవ్ గొల్లపూడి యోహాన్ తేజావత్ సైదులు ఉప్పల గోపాలకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## నూతన గృహప్రవేశానికి హాజరైన నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.21,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన పంజాల రమేశ్ గౌడ్ నూతన గృహ ప్రవేశానికి హజరైన యదాద్రి భువనగిరి జిల్లా ఆర్యవైశ్య మహసభ అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి పంజాల వెంకటేష్ గౌడ్.



## రోడ్డుకు ఎదురెదురుగా చెట్లు ఉండడం రాకపోకలకు ఇబ్బందులు

**-రోడ్డు ఇరువైపులా చెట్లు పక్కనుండి వచ్చే వాహన ప్రజలు కనబడక ప్రమాదాలు**

ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్): అక్టోబర్ 21-ఖానాపూర్ నియోజకవర్గం లోని జన్నారం మండలం కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ సమీపంలో జాతీయ రహదారికి ఎదురెదురుగా వుండి రెండు చెట్లు పక్కనుండి వాహనాలు, ప్రజలు కనపడక పోవడం ఇటీవల ప్రమాదాలు జరిగాయి. గ్రామపంచాయతీ అధికారులు ఆర్ అండ్ బి స్పందించి రెండు చెట్లను తీసివేయాలి. ఇటీవల గ్రామ పంచాయతీ సమీపంలో రోడ్డు ప్రక్కన ఉన్న రెండు పురాతన చెట్లకు నరికి వేయడానికి గ్రామపంచాయతీ అధికారులు అనుమతి ఇవ్వడం జరిగింది. జన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ సమీపంలో రహదారికి ఎదురేదురుగా ఇరువైపులా చెట్లను తీసివేసి ప్రమాదాలు జరగకుండా గ్రామపంచాయతీ, ఆర్ అండ్ బి అధికారులు పూర్తి విచారణ చేపట్టి వాహనదారులకు, ప్రజలకు, ప్రమాదాలు జరగకుండా చెట్లను తొలగించాలి.

# ఎన్ హెచ్ ఆర్ సి కరీంనగర్ జిల్లా మీటింగ్ గ్రాండ్ సక్సెస్

**-సంస్థ గురించి కీలకోపాన్యాసం చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య**

**-హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకనపల్లి రాము, రాష్ట్ర సభ్యులు ఓడేటి చంద్రశేఖర్ రెడ్డి, జి సదన్న, పాక శ్రీనివాస్ యాదవ్**

**కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా ఇమ్మడి ప్రణయ్, ప్రధాన కార్యదర్శిగా బత్తుల రాజశేఖర్**

(జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 21 )

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) కరీంనగర్ జిల్లా స్థాయి సమావేశం జిల్లా ఇన్చార్జి విలాసాగరం పృథ్వీరాజ్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, గౌరవ అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు న్యాయవాది సుంకనపల్లి రాము, రాష్ట్ర కమిటీ సభ్యులు ఓడేటి చంద్రశేఖర్ రెడ్డి, గుర్రాల సదన్న, పాక శ్రీనివాస్ యాదవ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం తమ సంస్థ అయిన జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) చేస్తున్న కార్యక్రమాలకు బాధ్యతగల పౌరులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు, ఉద్యోగులు ముందుండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. రోజురోజుకు పెరుగుతున్న నేరాలు ఘోరాలు నియంత్రించాల్సిన బాధ్యత అధికారులకు ఉందని అన్నారు. ఈ విషయంలో అధికారులు బాధ్యతగా సఫలీకృతం కావాలని అన్నారు. ఈ సందర్భంగా సంస్థ విధి విధానాల గురించి కీలక ఉపన్యాసం చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు, న్యాయవాది సుంకనపల్లి రాము మాట్లాడుతూ బలమైన లీగల్ ప్రొసీజర్ తో, ప్రోటోకాల్ సిస్టంతో ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తమ సంస్థ కృషి చేస్తుందని అన్నారు. ప్రతి పౌరులు బాధ్యతలు, హక్కులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం కరీంనగర్ జిల్లా నూతన కమిటీని నియమించారు. రాష్ట్ర కమిటీ సభ్యులుగా: విలాసాగరం పృథ్వీరాజ్, ఎండి హబీబ్ జిల్లా అధ్యక్షులుగా: ఇమ్మడి ప్రణయ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా: బత్తుల రాజశేఖర్జిల్లా అధికార ప్రతినిధిగా: నూనె శ్రీనివాస్కరీంనగర్ పట్టణ అధ్యక్షులుగా: డ్యాగతి హరీష్తిమ్మాపూర్ మండల అధ్యక్షులుగా: వెలుగు అభిషేక్ చిగురుమామిడి మండల అధ్యక్షులుగా: కొలి పాక శివ గన్నేరువరం మండల అధ్యక్షులుగా: బత్తుల సంపత్చొప్పదండి మండల అధ్యక్షులుగా: పంతంగి నందరాజు రామడుగు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా: నలువాల విక్రమ్, చంద్రశేఖర్ తదితరులకు నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా



కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా నియామకమైన ఇమ్మడి ప్రణయ్ మాట్లాడుతూ సంస్థ విధివిధానాలను దృష్టిలో పెట్టుకొని అవినీతి అక్రమాలకు తావు లేకుండా కేంద్ర, రాష్ట్ర కమిటీల ఆదేశాల మేరకు సంస్థ బలోపేతం కోసం పనిచేస్తానని అన్నారు. కరీంనగర్ జిల్లాలోని అన్ని మండల కమిటీలను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగా నియామకమైన సభ్యులను పలువురు సామాజిక ఉద్యమకారులు, మేధావులు అభినందించారు. ఈ సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి అనిల్ కుమార్ రెడ్డి, పెద్దపల్లి జిల్లా నాయకులు శ్రీనివాస్, సిద్దిపేట జిల్లా నాయకులు రాచకొండ కనకయ్య, పల్లె రాజు, తాళ్లపల్లి రవి, వెంకట్ రెడ్డి, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు నరిగే ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారుల నుండి బ్రహ్మణికుంట చెరువు శిఖం భూమిని కాపాడాలి.

**- కబ్జాదాలకు సహకరించిన ఇరిగేషన్ శాఖ ఏఈ రఘురామ్ , డిఈ రూపులను సస్పెండ్ చేయాలి**

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి

కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి పట్టణ కేంద్రంలో బ్రాహ్మణకుంట కుంట (చెరువు) శిఖం భూమి చెరువు శిఖంలో 6 ఎకరాల భూమిని పట్టా చేసుకోవడానికి, 4 ఎకరాలు రియల్ ఎస్టేట్ చేసుకోవడానికి అన్ని రకాలుగా కబ్జాచేసుకోవడానికి సహకారం చేసిన ఇరిగేషన్ శాఖ ఏఈ రఘురాం డిఈ రూపులపై సమగ్ర ఎంక్వయిరీ చేసి సస్పెండ్ చేయాలనీ, కబ్జాకు గురైన భూమిని కాపాడాలని, రి సర్వే నిర్వహించి అన్ని రకాల ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ నిర్ణయించి హద్దులు పెట్టాలని అప్పటి వరకు ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేసేయ్: బ్రాహ్మణ కుంట చెరువు పై రెండు రోజుల్లో సమగ్రంగా ఎంక్వయిరీ చేసి రిపోర్ట్ ఇవ్వాలని జిల్లా ఇరిగేషన్ ఆఫీసర్ కి ఆదేశాలు జారీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ బ్రహ్మణి కుంట చెరువు శిఖం భూమిని కాపాడాలని అనేకసార్లు అధికార్లకు ఫిర్యాదు చేసిన పెడచెవిన పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పేరుకే ప్రజావాణి తప్ప రెవిన్యూ సమస్యలపై ఇచ్చిన ఏ ఒక్కటి పరిస్కారం కావడం లేదని అన్నారు. బ్రాహ్మణి కుంట చెరువు శిఖం భూమికి ఎఫ్టిఎల్, బఫర్ జోన్ పై తప్పుడు రిపోర్టులు, హద్దులు నిర్ణయించిన ఇరిగేషన్ మరియు రెవెన్యూ అధికారులు రిపోర్టులు ఇవ్వడం ద్వారా కబ్జాదారులు రియల్ ఎస్టేట్ చేసుకోవడానికి చెరువు శిఖం భూమిని కబ్జాలు చేసి రియల్ ఎస్టేట్ గా మార్చి ప్లాట్ లు అమ్ముకుంటున్నారని అన్నారు. మరొకరు ఆరు ఎకరాలు పట్టా చేసుకున్నారని అన్నారు. ఇంత జరుగుతున్న ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు ఉండటం సిగ్గుచేటని విమర్శించారు. వీటన్నింటికీ సహకరించిన నీటిపారుల శాఖ కొత్తపల్లి డివిజన్ ఏఈ రఘురామ్, డీఈ రూపుల లపై సమగ్ర ఎంక్వయిరీ చేసి సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేశారు. చెరువు శిఖం భూమిని కబ్జాలా నుండి కాపాడాలని పిర్యాదు చేస్తే నీటిపారుదల శాఖ అధికారులు ఎంక్వైరీ కోసం పోయి రియల్ ఎస్టేట్ వారితో, కబ్జాదారులతో కలిసి చెరువు సీకం భూమిని పరిశీల చేయడం అనేది ఎంతవరకు కరెక్టో ప్రజలు, మేధావులు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. బ్రాహ్మణకుంట శిఖం భూమి పక్కనే పట్టా భూమి 301ని చూపుతూ దీని పక్కనే



బ్రాహ్మణకుంట శిఖం భూమి సర్వేనెంబరు 300 లో ప్లాట్ల విక్రయాలను జరుపుతున్నారని నీటిపారుదల శాఖ డిఈ, ఈఈ లకు పిర్యాదు చేసిన పట్టించుకోకుండా రియల్ ఎస్టేట్ మాఫియా చేస్తున్న కబ్జాదారులతో కుమ్మక్కై ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ చెరువు శిఖంలోనే నిర్ణయించడం సిగ్గుచేటని విమర్శించారు. దీనితో పక్కనే ఉన్న సర్వే నెంబర్ 301 మరియు ఇతర సర్వే నెంబర్ల యజమానులు చెరువు శిఖం భూమిని దాదాపు నాలుగెకరాలు భూమిని కబ్జా చేసి పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ చేస్తున్నారు. కుంట శిఖం భూమిలో కొంత మందికి ఆరు ఎకరాల పట్టా ఇవ్వడం అనేది దుర్మార్గమని అన్నారు. ఇచ్చిన దొంగ పట్టల పై సమగ్ర విచారణ చేసి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ సుధాకర్ రెడ్డి, ఎస్ఈ అశోక్ కుమార్ గారికి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. దీనిపై ఎంక్వైరీ చేయడం లేదని అన్నారు. చొప్పదండి పట్టణంలోని బ్రాహ్మణకుంట కుంట శిఖం భూమికి రీ సర్వే నిర్వహించి కుంట శిఖానికి హద్దులు నిర్ణయించి, ఎఫ్ టి ఎల్. బఫర్ జోన్ హద్దులు నిర్ణయించాలని, చెరువు శిఖం భూముల ఎవరైనా నిర్మాణాలు చేస్తే ఆ నిర్మాణాలను కూల్చివేయాలని, బ్రాహ్మణి కుంట చెరువు శిఖం భూమి కబ్జాకుల నుండి కాపాడాలని, భవిష్యత్ తరాలకు చెరువు ఉపయోగపడేవిధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి. ప్రశాంత్ కుమార్, బద్రి నేత పాల్గొన్నారు.

# రాఘవాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి - దొడ్డు ధాన్యానికి కూడా బోనస్ చెల్లించాలి

**-రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్**

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.21,భువనగిరి నియోజకవర్గం ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రాఘవాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించి దొడ్డు ధాన్యానికి కూడా బోనస్ 500/- రూపాయలు చెల్లించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం రోజున రాత్రి సిపిఎం రాఘవాపురం గ్రామ శాఖ 9వ మహాసభ జక్కి మల్లేశం అధ్యక్షతన నిర్వహించగా ఇట్టి మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై చంద్రారెడ్డి మాట్లాడుతూ రాఘవాపురం మార్కెట్ కు గత పది రోజుల క్రితం నుండి రైతులు ధాన్యాన్ని రాశులు పోసుకొని ఎదురు చూస్తున్నారని అన్నారు.వర్షాలకు తడిసి ధాన్యం ముద్దయితుందని, తక్షణమే రాఘవాపురంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి కొనుగోలు చేయాలన్నారు.సన్న రకం ధాన్యానికి ఎలాంటి షరతులు లేకుండా క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు.వానాకాలం పంట పూర్తయిన రైతు భరోసా కింద డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయకపోవడం ప్రభుత్వం చేతగానితనానికి నిదర్శనం అన్నారు.గ్రామాల్లో వేసే ఇందిరమ్మ కమిటీలు రాజకీయాలకతీతంగా ఉండాలన్నారు.గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు లేని పేదలను గుర్తించే ప్రక్రియలో భాగంగా ఇందిరమ్మ కమిటీలదే తుది నిర్ణయం అనే విధానాన్ని వెనక్కు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని సూచించారు.ఎన్నికల ముందు ప్రభుత్వం చేసిన వాగ్దానాల ప్రకారం వృద్ధాప్య, వితంతు,ఒంటరి మహిళల పెన్షన్ 4,000 మరియు



వికలాంగులకు 5,000 రూపాయలు చెల్లించాలని అన్నారు.మహాలక్ష్మి పథకం కింద ప్రతి నెల ప్రతి మహిళకు 2500 రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మూసి జల కాలుష్యం నుండి ఈ ప్రాంత రైతాంగాన్ని ప్రజలను,విముక్తి చేయాలని అన్నారు.మూసి సుందరీకరణ పేరుతో నష్టపోతున్న నిర్వాసితులకు ప్రత్యామ్నాయంగా గృహ వసతి తో పాటు నష్టపరిహారాన్ని చెల్లించాలన్నారు.అనంతరం రాఘవాపురం శాఖ సిపిఎం నూతన కార్యదర్శిగా మేకల బాబు,సహాయ కార్యదర్శిగా జక్కి మల్లేశం లను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకు న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,సీనియర్ నాయకులు మేకల బాలయ్య,ఎర్రోళ్ల రంజిత్,గుంటిమీది శ్రీరాములు,మేకల బలరాం,మూర్తి గళ్ళ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మతు పనులు చేపించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

దామరచర్ల మండలం.అక్టోబర్ 21.(జనసముద్రం న్యూస్): మండల పరిధిలోని ఇర్కిగూడెం మరియు తాళ్లవీరప్పగూడెం గ్రామాల మధ్య వున్న ఉన్న వ్యవసాయ రహదారిపై కంపచెట్లు పెరిగి దారికి అడ్డంగా ఉండటంతో నిత్యం ఆ దారిలో వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు,స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వెంటనే స్పందించి జేసీబీ ని పంపించారు,స్థానిక నాయకులు జేసీబీ ద్వారా రోడ్డు మీద వున్న కంపచెట్ల ను తొలగించి రోడ్డును శుభ్రం చేశారు,కంపచెట్లను తొలగించడంతో రైతులు వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.ఇట్టి కార్యక్రమంలొ మోహన్ రెడ్డి,అనిల్, వీరబాబు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు.

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:యాదాద్రి భువనగిరి పట్టణంలోని బైపాస్ లోని న్యూ వివేర కన్వెన్షన్ హాల్లో ఆలేరు పట్టణనికి చెందిన ఇమ్మడి రాంరెడ్డి కుమారుని ఎంగేజ్మెంట్ వేడుకలో పాల్గొని కాబోయే వధువారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుయెల్ల%శీ%ల సంజీవరెడ్డి. జడ్పిటిసి మాజీ కుడుగులు నగేష్ కసిరెడ్డి నారాయణరెడ్డి హరినాథ్ రవికుమార్ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు నీళ్ల ఎద్దడి రాకుండా మంచినీళ్ల వసతి కల్పించడమే మా కర్తవ్యం మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు కౌన్సిలర్

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:భువనగిరి పట్టణ 23వ వార్డు ఇందిరానగర్ లో మాజీ కౌన్సిలర్ బర్రె కలమ్మ ఇంటి ముందు పురపాలక సంఘం నిధుల నుండి ప్రజలకు నీళ్ల వసతి కల్పించడం కోసం బోరు వేయించే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ పాల్గొని బోరు మిషన్ కు ప్రత్యేక పూజలు నిర్వహించి బోరు వేయించడం జరిగింది ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన ఊరు మన వార్డు కార్యక్రమంలో భాగంగా 23వ వార్డు పర్యటనకు విచ్చేసినప్పుడు ఇక్కడి ప్రజలు పురపాలక సంఘం బోరు మోటర్ లేకపోవడం వల్ల హైదరాబాద్ మెట్రోపాలిటీ కృష్ణ వాటర్ సప్లై కానప్పుడు నీళ్ల కోసం ప్రజలు తీవ్రమైన ఇబ్బందుల గురవుతున్నారని నీళ్ల సమస్య తీవ్రంగా ఉందని ముఖ్యంగా ఈ ఇరుకైన గల్లీలోకి మున్సిపల్ వాటర్ ట్యాంకులు కూడా రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని స్థానిక శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి దృష్టికి ఇట్టి సమస్యను తీసుకువెళ్ళగానే వెన్ను వెంటనే ఇందిరానగర్ ప్రజలకు నీళ్ల వసతిని వెంటనే కల్పించాలని ఆదేశించడంతో ఈరోజు పురపాలక సంఘం నిధులనుండి ఇట్టి బోరును వేయించడం జరిగింది ఇందిరానగర్ అంటేనే కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని ఈ వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే పరిష్కారం దిశగా చొరవ తీసుకుంటామని అన్నారు ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోతంశెట్టి మంజుల కాంగ్రెస్ పార్టీ నాయకులు గాయపాక స్వామి పరమేష్ బర్రె నరేందర్ సాయి క్రాంతి ప్రమోద్ శంకరయ్య లక్ష్మీనారాయణ అంబేద్కర్ బాల్ నరసింహ మధు శివ యాదమ్మ శ్రీలత హేమలత ఉష లక్ష్మి పద్మ ఇందిరా తదితరులు పాల్గొనడం జరిగింది




## ఎస్సైగా బాధ్యతల స్వీకరణ

జనసముద్రం న్యూస్ భీమారం: భీమారం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా శ్వేత సోమవారం రోజున బాధ్యత స్వీకరించారు గతంలో ఎస్సైగా పనిచేసిన బి రాములు కమీషనరేట్ ఆఫీస్ కు బదిలీ కావడం జరిగింది భీమారం ఎస్సై శ్వేత మాట్లాడుతూ భీమారం మండల పరిధిలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు



## ఏ.బి.సి. డీ ఈ లుగా ఉప వర్గీకరణ చేపట్టాలి

### - బి.సి కులాల ఫెడరేషన్ సమితి పార్లమెంట్ కన్వీనర్

### - దేవరకొండ నర్సింహ చారి

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:ః బి సి కులాలకు స్థానిక సంస్థ ల్లో బి సి రిజర్వేషన్ లు ఏ బి సి డి ఇ లుగా ఉప వర్గీకరణ చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కి వినతి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జి ఒ నెంబర్ 18 ద్వారా చేపట్టే సమగ్ర కుల గణన లో బి సి కులాల కు స్థానిక సంస్థ లల్లో (పంచాయతీ, మున్సిపాలిటీలలో ) బి సి రిజర్వేషన్ లు ఎ బి సి డి ఇ లుగా ఉప వర్గీకరణ చెసి బి సి కులాలలోని రిజర్వేషన్ లు ఖరారు చేయాలని ఈ విదంగా చేస్తే (130) నూట ముప్పై కి పైగా ఉన్న బి సి కులాల్లో నిరధారణకు గురైన దాదాపు (120 )నూట ఇరవై కి పైగా కులాలకు స్థానిక సంస్థ ల్లో ప్రతి నిద్యం వహించే అవకాశం ఉంటుందని. విద్య ఉద్యోగలాకు ఇచ్చిన తరహాలోనే రాజకీయ ల్లో బి సి లాకు ఎ బి సి డి ఇ ఉప వర్గీకరణ చేసి ప్రతినిద్యం లేని కులాలకు సైతం రాజకీయ, ప్రజా ప్రతి నిధులు గా అవకాశం కల్పించాలని కోరుతూ తెలంగాణ బి సి ఫెడరేషన్ కులాల సమితి యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా సి. ఈ.ఓ నాగిరెడ్డి గారికి వినతిపత్రం ఇచ్చిన బి సి ఫెడరేషన్ భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ దేవరకొండ నర్సింహ చారి మాజీ ఎం.పి.టి.సి మచ్చ నర్సింహ గౌడ్ భువనగిరి అసెంబ్లీ కానుగంతి ప్రేమ్ కుమార్ కొత్వాల్ శ్రీనివాస్ మహేందర్ ఉప్పలయ్య బస్వీ సాయి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా వడ్లు వెంటనే కొనుగోలు చెయ్యాలి

### -కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.21,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు ఫకీర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించిన సందర్భంగా ముఖ్యథిదిగా వచ్చిన కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా,రాష్ట్ర వ్యాప్తంగా కల్లాలలో రైతులు వడ్లు కుప్పలు వేసి నెలలు గడుస్తున్నా వాల్లను పట్టించుకునె నాథుడే కరువయ్యారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు.ప్రభుత్వాలు మారినా రైతుల తలరాతలు మారుతలేవన్నారు.ఐకేపి సెంటర్లను నెలలు గడుస్తున్నా ఏర్పాటు చెయ్యకపోవడం ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గు చేటు అన్నారు.వెంటనే ఐకేపీ సెంటర్లను ఏర్పాటు చేసి వడ్లు కొనుగోలు ప్రారంభించాలన్నారు.లేని యెడల రైతులతో కలిసి కలెక్టరేట్ ముట్టడిస్తామన్నారు.ఆనాడు ఎలక్షన్ల కంటే ముందు అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తర్వాత మోసం చెయ్యాలని చూస్తుందన్నారు.ఆ రోజు ఎలక్షన్ కంటే ముందు రైతులకు అన్ని పంటలకు 500 రూ బోనస్ ఇస్తా అని స్వాయాన కాంగ్రెస్ రాహుల్ బాబా చెప్పడం జరిగింది.ఈ రోజు సన్న వడ్లకే అని సన్ననొక్కుడు ఎందుకని,ఏ గ్రామనికైన ఏల్దాం 50 శాతం రుణ మాఫి జరిగిందా అని ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఇందిరమ్మ రైతు బరోస అని మోసం,గత ప్రభుత్వం రెండు పంటలకు ఇస్తే మేము మూడు పంటలకు ఇస్తా అని చెప్పిన గాడిద ఎవ్వరిని అన్నారు.ఆరు గ్యారెంటీలని చెప్పి అన్ని గ్యారంటీలను పక్కదొవ్వ పట్టించి రైతులను,ప్రజలను మొసచేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చ జిల్లా ఇంఛార్జి పట్నం శ్రీనివాస్,కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్దాస్ రాజ్ కాళభైరవ ఉన్నారు

# రహదారి ప్రమాదంలో ఇద్దరు మృతి





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 21 మహబూబాబాద్ మండల పరిధిలో మానుకోట కూరగాయల మార్కెట్లో కూరగాయల వ్యాపారి మణికంఠ మద్యం మత్తులో ఓవర్ స్పీడ్ తో కారు డ్రైవ్ చేసి ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఇంటర్ చదువుతున్న ఇద్దరి యువకులు మృతి అతి వేగంతో అదుపు తప్పిన కారు....ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని డీ కొని ఇద్దరు యువకులు అక్కడిక్కడే దుర్మరణం చెందిన విషాద సంఘటన మహబూబాబాద్ జిల్లా జమా ండ్లపల్లి గ్రామ శివారులో చోటు చేసుకుంది.గూడూరు మండలం పోను గోడు గ్రామానికి చెందిన సంగెం మణికంఠ (17) నీల అరుణ్ కుమార్ (16) ప్రాణ స్నేహితులు. నీల మణికంఠ మహబూ బాబాద్ జిల్లా కేంద్రం లోని జ్యోతి బా పులే కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతూ దసరా సెలవులకు ఇంటికి వచ్చి తిరిగి కళాశాలకు తన స్నేహి తుడు నీల అరుణ్ కుమార్ తో కలసి ద్విచక్ర వాహనం పై పోనుగోడు నుంచి మహబూ బాబాద్ కు వస్తుండగా మార్గం మధ్యలో జమాండ్లపల్లి సమీపం లోకి చేరుకోగానే మహబూబాబాద్ నుంచి నర్సంపేటకు వైపు అతివేగంతో వెళ్తూ అదుపు తప్పి ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని డీ కొట్టడంతో ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తున్న అరుణ్...మణికంఠ లు 50 మీటర్ల దూరం ఎగిరి పడి అక్కడిక్కడే దుర్మరణం చెందారు.అరుణ్ హైదరాబాదులోని చైతన్య కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. అరుణ్.మణికంఠ లు గ్రామంలో కలసి తిరిగిన కొద్ది సేపటికే రహదారి ప్రమాదంలో విగిత జీవులుగా పడి ఉండడం చూసి బంధువులు గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపించారు .ఇద్దరు ప్రాణ స్నేహితులు ఒకే రోజు రహదారి ప్రమాదంలో మృతి చెందడంతో మరణం లోనూ వీడని బంధంగా మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకు న్నాయి. ప్రమాద విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు బైట్ భిక్షపతి.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 21

మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం లో పరేడ్ కమాండర్ అనిల్ ఆధ్వర్యం లో స్మృతి పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ అద్వైత్ కుమార్ సింగ్ ఐఏఎస్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ముఖ్య అతిధిగా హాజర య్యారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వివిధ శాఖలకు చెందిన 214 మంది పోలీస్ అధికారులు ఉగ్రవాదులు, తీవ్రవాదులతో పోరాడి దేశ రక్షణ కోసం అమరులయ్యారని, ఈ పోలీస్ అమర వీరుల త్యాగాలను మనమందరం అనుక్షణం సంస్మరించుకుంటూ దేశ రక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆకాంక్షించారు. ఈనెల 21 నుండి వారం రోజులపాటు పోలీస్ అమరావరులను స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నం అని ఎస్పీ తెలిపారు.అనంతరం అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య దేశ వ్యాప్తంగా అమరులైన పోలీస్ అధికారుల పేర్లు చదివి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ రక్షణలో ప్రాణాలు వదిలిన పోలీసు అమరవీరులకు ఎం చేసిన రుణం తిచుకోలేమనరు.పోలీసులు ప్రజలకు చేసే సేవలను కొనియాడారులడఖ్ లోని అక్సాయ్చిన వద్ద సముద్ర మట్టానికి 16-18 వేల అడుగుల ఎత్తులో ఉన్న భూభాగం హాటిస్ప్రింగ్స్ ప్రాంతం, 1959 అక్టోబర్ 21వ తేదిన లడఖ్ సరిహద్దు ప్రాంతంలో కాపలా కాస్తున్న 10మంది సి.ఆర్.పి. జవానులు తమకంటే ఎక్కువ సంఖ్యాబలమూ, ఆయుధ బలమూ ఉన్న చైనా సైనికులతో వీరోచితంగా పోరాడి అమరుల య్యారు. పూరన్సంగ్, శర్వన్స్, హంగ్ జిత్ సుబా, ఇమాన్ సింగ్, ధరం సింగ్, శినాథ్ ప్రసాద్, శ్చేరింగ్ నోర్బు నోర్పులామా, బేగ్రాజ్, మఖన్లాల్లు తమ కర్తవ్యపాలనలో ఆనాడు అమరులయిన జవానులు.తమ శక్తినిమించిన పోరాటంలో ప్రాణాలు వదిలిన ఈ పది మంది పోలీసులు వీరోచిత కృత్యం దేశ ప్రజలలో విషాదంతో పాటు ఆరాధనాభావాన్ని కూడా కలిగించింది. దేశ గౌరవ రక్షణలో ప్రాణాలర్పించిన పోలీసులు తమతోటి జవాన్ల కార్యసాధనకు ప్రేరణలౌతారు. వీరు దేశ ఔనత్యాన్ని, వైభవాన్ని, ఆత్మ గౌరవాన్ని నిలబెట్టగలుగుతారు. 1960 జనవరిలో జరిగిన రాష్ట్రాల పోలీసు ఇన్స్పెక్టర్ జనరళ్ల సమావేశంలో ప్రతి అక్టోబర్ 21ని పోలీసు అమర వీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే) గా పాటించాలని నిర్ణయించారు. నాటి నుండి అక్టోబర్ 21వ తేదిని పోలీసు సంస్మరణదినం (ఫ్లాగ్ డే) గా జరుపుకుంటున్నాం అన్నారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఇటీవల వచ్చిన వరదలలొ ప్రాణాలు పణంగా పెట్టి ప్రజలను రక్షించారాని కొనియాడారు..అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్పీ అధికారులు, పోలీస్ అధికారులు అమర వీరుల స్తూపం వద్ద పుష్ప గుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు.







## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ 21 భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలంలోని అన్నంపట్ల,ఎర్రబెట్టి తండా,బ్రాహ్మణపల్లి, చిన్నరావుల పల్లి,బట్టుగూడెం,గుర్రాలదండి,పెద్ద పలుగు తండా గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,చెరుకు అచ్చయ్య గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ,భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొలిచెలిమ శ్యామ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు ఆగమయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ బానోత్ రాములు నాయక్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడవత్ రాజేందర్ నాయక్,నాయకులు మూడవత్ వీరు నాయక్,కోరిమీల్ల కృష్ణారెడ్డి,రామసాని నివాస్ రెడ్డి,ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా సంఘాల సభ్యులుపాల్గొన్నారు.



## పజావాణి కార్యక్రమం

జనసముద్రం న్యూస్ భీమారం: భీమారం ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం రోజున ఎంపీ ఓ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు భీమారం మండల పరిధిలో ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు రాలేదని ఎంపీ ఓ సతీష్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో భీమారం గ్రామపంచాయతీ కార్యదర్శి టి కృష్ణమూర్తి పాల్గొన్నారు



## కురిసిన వాన తడిసిన ధాన్యం కుప్పలు

జనసముద్రం న్యూస్ గాంధారి అక్టోబర్ 21

గాంధారి మండలం రామలక్ష్మణ పల్లి గ్రామంలో సోమవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి ధాన్యం కుప్పలన్నీ తడిసిపోయా నీ రైతులకు తీవ్ర నష్టం జరిగిందని రైతులు వాపోతున్నారు కరెక్టుగా పంటలు కోసే సమయానికి వానలు పడడం తీవ్ర నష్టమని ప్రభుత్వం తమకు అండగా ఉండి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు





## నెమరగోముల పోచమ్మ గుడి పునర్నిర్మాణానికి శంకుస్థాపన

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.21,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామంలో పోచమ్మ గుడి పునర్నిర్మాణానికి బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో గ్రామ పురోహితులు గౌరీభట్ల విజయకుమార్ శర్మ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా స్టోన్స్ అండ్ క్రషర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మెట్టు మోహన్ రెడ్డి,గ్రామ పెద్దలు సంకూరి బాలయ్య,సంకూరి కృష్ణ, సుంకరి యాదిరెడ్డి,ఆమిదాల చంద్రయ్య,ఊదరి అచ్చయ్య,ఊదరి ఐలయ్య,మాజీ ఉపసర్పంచ్ ఎర్రబోతు కృష్ణ,నాయకులు చేగూరి కృష్ణ, ఆమిదాల శ్రీధర్ గౌడ్,డేగల నరసింహ,దేవరకొండ రాములు,పంపరి ఎల్లయ్య,గడ్డం ఈశ్వర్, గడ్డం బొందయ్య,బండకడి నరసింహ, గడ్డం నాగబాలరాజు, సుధాకర్,చినగళ్ళ మహేందర్ ,పంపరి మహేష్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు




## పీఎం విశ్వకర్మ చేతి వృత్తుల చెక్కులను పంపిణి చేసిన బీజేపీ నాయకులు

దామరచర్ల మండలం.అక్టోబర్ 21.(జనసముద్రం న్యూస్): అనేకమైనటువంటి పథకాలను ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ కృషి చేస్తున్నారని బీజేపీ మండల నాయకులు కందుల సైదిరెడ్డి అన్నారు,మండల కేంద్రంలో ప్రధానమంత్రి విశ్వకర్మ చేతివృత్తుల పథకంలో మంజురు ఆయనటువంటి చెక్కులను మండల బీజేపీ నాయకులు పంపిణి చేశారు,అనంతరం మండల నాయకులు అనిపిరెడ్డి నాగిరెడ్డి మాట్లాడుతూ చేతివృత్తులు అన్ని కులాలకు ఇట్టి పథకం వర్తిస్తుందని కావున అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకొని లబ్ది పొందవచ్చని అన్నారు. ఇట్టి కార్యక్రమంలొ బద్రి గౌడ్,పగిడి పరుశు రాములు,సిరిసాల పద్మ, అనిపిరెడ్డి సిందూరి తదితరులు పాల్గొన్నారు.



## వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన.... డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు

తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 21 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం లోని అన్నారం ,వెలుగు పల్లి గ్రామాలలో తుంగతుర్తి రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా డి సి సి బి డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు ప్రారంభం చేసి దీనిని ఉద్దేశించి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతులకు ఏ విధమైన ఇబ్బందులు పెట్టవద్దని ఈ సెంటర్లో అన్ని సదుపాయాలు కల్పించాలని ఎవరైనా అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు కార్యక్రమంలో.....సి ఈ ఒ వందనపు వెంకటేశ్వర్లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి సొసైటీ డైరెక్టర్లు మజిదు, బిక్షంరెడ్డి, రామనరసమ్మ, యాకన్న, రవీందర్ రెడ్డి సొసైటీ సిబ్బంది యాదగిరి ,మహేష్, ఉమేష్ వెలుగుపల్లి, అన్నారం గ్రామ రైతులు, హమాలి కార్మికులు తదితరులు పాల్గొన్నారు




## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు మదూర్ లివిద్యార్థి

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట్ మండల మెదక్ జిల్లా.

పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం మెదక్ లోని గీత పాఠశాలలో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొని అత్యున్నతమైన ప్రదర్శన కనబరచి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మదూర్ కి చెందిన పదవ తరగతి విద్యార్థి అరవింద్ ఎన్నికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. రవీందర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు డా.అల్లి నరేష్ పేర్కొన్నారు. ఈ నెల 28 నుండి 30 వరకు పెద్దపల్లిలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు. ఈ పోటీలకు ఎంపికైన సందర్భంగా పాఠశాల సిబ్బంది రాములు, ఆంజనేయులు, శివ, లక్ష్మి, ప్రమోద్, నరేందర్, రాజు, శ్రవణ్, జరీనా హార్షం వ్యక్తం చేశారు.

# జర్నలిస్టులపై దాడులు,అక్రమ కేసులను అరికట్టాలి

### సిరిసిల్లలో జర్నలిస్టు యూసుఫ్ పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

### ఏడీజీపీకి టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నేతల విజ్ఞప్తి

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి

కరీంనగర్,అక్టోబర్ 21:రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను, అక్రమ కేసుల బనాయింపును వెంటనే అరికట్టాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు రాష్ట్ర అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(ఏడీజీపీ) మహేష్ భగవత్ ను కోరారు. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,పిల్లి రాంచందర్,బండి విజయ్ కుమార్, రఘు, కార్యదర్శులు రాజశేఖర్, నవీన్,ఎస్ కే సలీమా, బిక్షపతి, నేషనల్ కౌన్సిల్ మెంబర్ రమాదేవి తదితరులు హైదరాబాదులో ఏడీజీపీని కలిసి వినతి పత్రం సమర్పించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో తమ యూనియన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్, జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడైన జర్నలిస్టు మహ్మద్ యూసుఫ్ పై చందుర్తి పోలీసులు అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేశారని ఆరోపించారు. అతనికి సంబంధం లేని ఒక కేసులో ఆయనను ఇరికించారని ఆరోపించారు. దీనిపై విచారణ జరిపించి అక్రమ కేసు బనాయించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టు యూసుఫ్ పై పెట్టిన కేసును ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా భద్రాద్రి



కొత్తగూడెం జిల్లా ఇల్లెందులలో మొన్న రాత్రి జర్నలిస్టు సుదర్శన్ పై దుండగులు దాడి చేసి విచక్షణా రహితంగా కొట్టారని, సుదర్శన్ పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరారు. రాష్ట్రంలో చాలా చోట్ల జర్నలిస్టులపై దాడులు పెరిగిపోతున్నాయని, మరోవైపు కొందరు పోలీసు అధికారులు కక్ష్యపూరితంగా అక్రమ కేసులు పెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని వారు ఏడీజీపీని కోరారు.

# డివిజన్ నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ పైన సమీక్షా సమావేశం:: జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి. మురళీధర్.

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 21 జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు లో మహబూబాబాద్ జిల్లాను ముందంజలో ఉంచాలి:: జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి. మురళీధర్.సోమవారం ఐ డి ఓ సి లోని ప్రధాన సమావేశ మందిరం లో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళీధర్ మహబూబాబాద్ డివిజన్ పరిధిలోని వైద్యాధికారులకు, పల్లె దావఖాన వైద్యాధికారులకు మరియు ఎం.ఎల్. హెచ్ పి లకు జాతీయ కార్యక్రమాల పైన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ కార్యక్రమం అమలు లో జిల్లా వెనుక బడి వుందని కార్యక్రమ అమలులో అలసత్వం వహించిన సిబ్బంది పైన కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. జిల్లాలో గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాలలో నమోదు చేయాలని, మొదటి రెండు పరీక్షలు వైద్యాధికారిచే, మూడు నాలుగు చెకప్ లు జిల్లాలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కి పంపించాలని, గర్భిణీ స్త్రీలను పంపడానికి 102 వాహనంలో తీసుకువెళ్లాలని, తెలిపారు. సాధారణ ప్రసవాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేయాలని, సిజేరియన్ ప్రసవాలను తగ్గించాలని, సాధారణ ప్రసవం వల్ల కలిగే ఉపయోగాలను ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు.ప్రపంచ అయోడిన్ లోపం రుగ్మతల నివారణ దినోత్సవం సందర్భంగా రానున్న వారం రోజులు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పల్లె దవాఖానలలో అయోడిన్ తో కూడిన ఉప్పును ఉపయోగించేలా ప్రజలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని,ఆరోగ్య సిబ్బంది అయోడిన్ టెస్ట్ కిట్స్ ద్వారా దుకాణాలు మరియు గృహ సందర్శన సమయంలో వారు వాడుతున్న ఉప్పును పరీక్షించడం చేయాలన్నారు. విలేజ్ హెల్త్ శానిటేషన్ కమిటీలలో, విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ డే లలో అయోడైజ్డ్ ఉప్పు గురించి అవగాహన కల్పించాలని అన్నారు.అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్,క్యాన్సర్లను 30 సంవత్సరాల పైబడిన వారందరినీ స్క్రీనింగ్ చేయాలని, వ్యాధులను ముందస్తుగా గుర్తించి చికిత్స అందించాలని




కోరారు.క్షయ వ్యాధిని సమీక్షిస్తూ రెండు వారాల నుంచి దగ్గు ఉన్నచో సమీపంలోని ఆరోగ్య కేంద్రంలో తెమడ పరీక్ష చేయించుకోవాలని, ముందస్తుగా గుర్తిస్తే వ్యాధి తీవ్రత తగ్గుతుందని, ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కల్పించాలని అన్నారు. కీటక జనత వ్యాధులైన మలేరియా, చికెన్ గునియా, డెంగు ఫైలేరియా, దోమల వల్ల వ్యాపిస్తాయని వాటిని అరికట్టడానికి ఫ్రైడే డ్రై డే నిర్వహించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రమీల, డాక్టర్ సారంగం, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సుధీర్ రెడ్డి, డిప్యూటీ డెమో కె ప్రసాద్, కె.వి.రాజు, గీత, పురుషోత్తం, శారద హెల్త్ ఎడ్యుకేటర్లు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, డిపిఓ రుక్మొద్దీన్, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, రాజకుమార్ డిడిఎం పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

అక్టోబర్ 21 (జనసముద్రంన్యూస్ చింతపల్లి) చింతపల్లి మండలంలోని కుర్మేడ్ గ్రామంలో నాఫెడ్ సహకారంతో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం మరియు చింత పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యే మార్కెట్ కమిటీ చైర్మన్ ,డైరెక్టర్లు మరియు చైర్మన్, డైరెక్టర్లు,పార్టీ నాయకులు శాలువాతో సత్కరించారు.తెలంగాణలో వచ్చే యాసంగి సీజన్ నుంచి రైతు భరోసా పథకం అమలు చేస్తామని,ఎకరానికి రూ.7500 చొప్పున ఇస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రెండు లక్షల వరకు రుణాలుండి నిర్ధారణ కాని రైతు కుటుంబాలను గుర్తించి వారి ఖాతాలో నిధులను జమ చేస్తామన్నారు.వచ్చే సీజన్ నుంచి పంటల భీమా పథకం అమలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జయిని యాదగిరి రావు,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం,మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,మాజి ఎంపీపీ భవాని పవన్ కుమార్, మాజి జడ్పిటిసి హరి నాయక్,మాస భాస్కర్,మాజి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్,కొండల్ యాదవ్,సదనదన్, పిఎసిఎస్ చైర్మన్ వెంకటయ్య, ఏడి శ్రీ లక్ష్మి, ఏవో శ్రావణి కుమారి, సీఈవో మల్లేష్, ఎమ్మార్వో రమాకాంత్ శర్మ, ఎంపీడీవో సుజాత, ఆర్ ఐ



సునీత, ఏఈఓ నర్సింహా, బేసిక్ సంస్థ సంగమేశ్వర్ రావు, పలువురు ప్రజ ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎస్ఐ మధుబాబు

### పాల్గొన్న తాహసిల్దార్, ఆర్ ఐ లక్ష్మణ్

### ఆశ్రయ సేవా సొసైటీ సంస్థ సేవలను అభినందించిన ప్రముఖులు

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 21:- పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా సోమవారం బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు బోనకల్ పోలీస్ శాఖ, ప్రెస్ క్లబ్1 సహకారంతో నిర్వహించిన మెగా రక్తదాన శిభిరం కార్యక్రమాన్నిరక్తదాన శిబిర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పా ఎస్సై కె మధుబాబు పాల్గొన్ని రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల తాహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, పిసిసి సభ్యుల పైడిపల్లి కిషోర్ కుమార్, మిషన్ భగీరథ డిఈ శ్రీనివాసరావు, ఆర్ఐ జి లక్ష్మణ్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆరోగ్యంగా ఉన్న వారంతా ఎలాంటి అపోహలకు గురి కాకుండా రక్తదానం చేయవచ్చు అన్నారు. ఆశ్రయ సేవా సొసైటీ సంస్థ ఆర్గనైజర్ ఇరుగు నవీన్ కుమార్, ప్రెస్ క్లబ్1 ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కొరకు రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్త నిల్వలు పెంచేందుకు కృషి చేయాలని కోరారు. రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన వివిధ గ్రామాల యవతను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్య అతిథులను ఆశ్రయ సేవా సొసైటీ సంస్థ



ఆధ్వర్యంలో షీల్డ్ అందించి శాలువతో ఘనంగా సత్కరించారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ(ఖమ్మం ) నిర్వాహకులు రవిచందర్ దంపతుల యొక్క సేవలను అభినందించారు. ఈ రక్త శిబిరంలో ప్రెస్ క్లబ్ 1 గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్, క్లబ్ అధ్యక్షులు డేగల వేలాద్రి, ఉపాధ్యక్షులు మందా సత్యానందం, సహయ కార్యదర్శి వెంగళ గౌతమ్, క్లబ్ గౌరవ సభ్యులు తగరం రమేష్, దారిల్లి రాకేష్ లు పాల్గొని రక్తదానం చేశారు.

# పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా

### సేవ్ ద లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా చొప్పదండి పోలీస్ స్టేషన్ నందు రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా 'సేవ్ ద లైఫ్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో సేవ్ ద లైఫ్ ఫౌండేషన్ ఫౌండర్ అగు ముప్పిడి రాజ్ కుమార్ కార్యక్రమం నిర్వహించారు. గవర్నమెంట్ సివిల్ హాస్పిటల్ కరీంనగర్ డాక్టర్ ఉషారాణి, పోలీసు సిబ్బంది మరియు చొప్పదండి మండల ప్రజలు పాల్గొనడం జరిగింది ఇందులో భాగంగా 34యూనిట్ల రక్తాన్ని సేకరించి గవర్నమెంట్ సివిల్ హాస్పిటల్ కరీంనగర్ వారికి ఇవ్వడం జరిగింది.



# .గ్రామ పంచాయతీ సమస్యల పైన జిల్లా కలెక్టరు కు వినతి పత్రం అందించిన గ్రామ సర్పంచులు

**ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి గ్రామ పంచాయతీల సమస్యలపై స్పందించాలి**





లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 21 రాష్ట్రంలో గత ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి సచివాలయంలో 11 మంది ఉద్యోగులను నియమించినది . గ్రామ సచివాలయ వ్యవస్థ పైన సరియైన పర్యవేక్షణ నియంత్రణ లేక గ్రామాల్లో సచివాలయం ఉద్యోగుల పనితీరు పై పర్యవేక్షణ లేక అధ్వాన్నంగా తయాంయింది. ఈ రోజు అన్నమయ్య జిల్లాలోని గ్రామపంచాయతీ సర్పంచులు సచివాలయ వ్యవస్థల పై సర్పంచులకు పూర్తి అధికారం ఇవ్వాలని సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగుల పనితీరు మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ కు ఈ సందర్భంగా వినతి పత్రాన్ని గ్రామపంచాయతీ సర్పంచ్లు అందించారు. గత మూడు సంవత్సరాల నుంచి సర్పంచులు రాష్ట్ర ప్రభుత్వము గ్రామాలకు రావాల్సిన ఆర్థిక నిధులు అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర పంచాయతీ రాష్ట్ర కమిటీ సర్పంచ్ల వ్యవస్థాపక అధ్యక్షులు వైవి బి రాజేంద్రప్రసాద్ నాయకత్వంలో గతంలో రాష్ట్ర ప్రభుత్వానికి అనేకసార్లు వినతి పత్రం సమర్పించిననామని పోరాటాలు, ఉద్యమాలు, చేసిన ఫలితం లేదని ఇప్పటికైనా నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి అయిన శ్రీ పవన్ కళ్యాణ్ సర్పంచులకు ఇస్తామన్న హామీలు నెలకు పదివేల రూపాయలు పారితోసిము, మాజీ సర్పంచ్లు లకు జీవితకాల పెన్షన్లు అందించాలని, జిల్లా కలెక్ట ర్లు ద్వారా గ్రామపంచాయతీ సచివాలయంలో అజమాయసి పనితీరు మెరుగుపడాలని, అవసరమున్న మేరకు సచివాలయ సిబ్బందిని ఉంచి సచివాలయ సిబ్బందిని గ్రామపంచాయతీకి అనుసంధానం చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ తో కూడిన వినతీ పత్రాన్ని అందించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి కడప, అన్నమయ్య జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కోనంపేట సర్పంచ్ మోతుకూరు లక్ష్మీనారాయణ, సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యవర్గ నిర్వహణ కార్యదర్శి పూలు కుంట సర్పంచ్ పూలుకుంట పార్థసారథి రెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పెమ్మాడపల్లి సర్పంచ్ పల్లపు వాసు, ఉమ్మడి కడప జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు మట్టి సర్పంచ్ సోమారపు నాగార్జునచారి, మద్దిరేవుల సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ , కాకులారం సర్పంచ్ మల్ రె డ్డి ,దప్పేపల్లి సర్పంచ్ కేశవయ్య, లక్కిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ చ%శీ%ద్రయుడు, కుర్నూతల సర్పంచ్ వెంకటరమణ, లక్కిరెడ్డిపల్లి మాజీ జెడ్పిటిసి మోహన్ రెడ్డి, బి ఎర్రగుడి సర్పంచ్ రెడ్డయ్య, పాలెం గొల్లపల్లి మాజీ సర్పంచ్ రామచంద్ర, తదితర సర్పంచులు పాల్గొన్నారు.

# బలమైన విప్లవ విద్యార్థి ఉద్యమ నిర్మాణం కోసం విప్లవ శక్తిని సృష్టించిన పిడిఎస్ యూ

**1974 అక్టోబర్ నుండి 2024 అక్టోబర్ అర్థ శతాబ్దోస్తవ పిడి ఎస్ యు సంబరాలు పోస్టల్ ఆవిష్కరణ**



రాయచోటి జనసముద్రం దినపత్రిక అక్టోబర్, 21 రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం 50 సంవత్సరాల అర్థ శతాబ్దోస్తవ సభలను జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నేతి నాగేశ్వర ఆధ్వర్యంలో పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1974 అక్టోబర్ 12 తేదీలో పిడిఎస్యు మొదటి మహాసభ హైదరాబాద్ నగరంలో నిర్వహించుకొని సరిగ్గా నేటికీ 50 సంవత్సరాలు అయిన సందర్భంగా సభలు సమావేశాలు నిర్వహిస్తున్నారని ఈ క్రమంలోనే అక్టోబర్ 24తేదీన హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో దాదాపు 11 రాష్ట్రాలతో కలిసి సభలు నిర్వహించుకుంటుందని తెలియజేశారు. హైదరాబాద్ నగరంగా ఉస్మానియా యూనివర్సిటీలో 1972 శతకం ఆరంభంలో కామ్రేడ్ జార్జ్ రెడ్డి నేతృత్వంలో పిడిఎస్ గా పురుడు పోసుకున్న విద్యార్థి సంఘం 1974లో పిడిఎస్ యు గా విద్యార్థులలో చిరస్థాయిగా నిలిచిపోయిందని తెలియజేశారు. విద్య ఉపాధి పైనే కాకుండా సామ్రాజ్యవాదం నుండి సామాజిక సమస్యల వరకు పిడిఎస్ యూ చేపట్టిన విప్లవ దృక్పథం తెలుగు నెల పై విద్యార్థి లోకాన్ని తీవ్రంగా ప్రభావితం చేసిందని భగత్ సింగ్ అల్లూరి ల అంటే జాతీయ విప్లవ వీరుల వారసత్వం గానే సామ్రాజ్యవాద వ్యతిరేకతే నిజమైన దేశభక్తి అని వారన్నారు. పిడిఎస్ ఆవిర్భావం నుండే కులం అంటే కుళ్ళు రా మతం అంటే మత్తు రా కుల మతాల ఎత్తులు దోపిడోల్ల జిత్తులు అనే నినాదంతో నాదముతో అందరికీ ఉచిత విద్య సమాన విద్య ఉపాధి కోసం దశల వారి పోరాటం చేసిందని తెలియజేశారు. ఈ సందర్భంగా 2014 నుండి నేను ఈ విద్యార్థి సంఘం లో ఉంటూ ఉమ్మడి జిల్లా కడప అన్నమయ్య ప్రాంతాలలోని విద్యార్థులు ఎదు ర్కొంటున్న సమస్యల పైన ఇంజనీరింగ్ విద్యార్థులకు సకాలంలో స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్లు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హాస్టల్ లో ఉన్న విద్యార్థులకు మెస్ చార్జీలు, కాస్మటిక్ చార్జీలు విడుదల చేయాలని అదేవిధంగా ఈ కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాల అధిక ఫీజులు అరికట్టాలని ఎన్నో ఆందోళన కార్యక్రమంలో ధర్నాలు ర్యాలీలు నిర్వహించామని 50 సంవత్సరాల పిడిఎస్యు విద్యార్థి చరిత్రలో 10 సంవత్సరాలు పిడిఎస్ విద్యార్థి సంఘంలో నాలుగు సార్లు జిల్లా అధ్యక్షుడిగా మూడుసార్లు రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం శుభ పరిణామం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్ఞానేషు, ఉదయ్, భరత్, విజయ్, రాహుల్, సతీష్ కుమార్ రెడ్డి, బాలు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించడం ఆందోళన కలిగిస్తోంది

**బాలికలు, మహిళలకు రక్షణ లేకుండా పోతోంది**

**ప్రజలకు నమ్మకం, ధైర్యం కలిగేలా దోషులను కఠినంగా శిక్షించాలి.**

**ప్రభుత్వాన్ని కోరిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి**



రాయచోటి –జనసముద్రం దినపత్రిక అక్టోబర్, 21 రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించడం ఆందోళన కలిగిస్తోందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకుండా పోయిందన్నారు. నాలుగు నెలల కూటమి ప్రభుత్వ పాలనలో 74 సంఘటనలు జరగడం శోచనీయమన్నారు. నందికొట్కూరు సంఘటన, పిఠాపురం అంశం నుంచి అత్తా కోడళ్లను మానభంగం చేసిన సంఘటన, పుంగనూరు, బద్వేలు సంఘటనలు ఇవన్నీ కూడా దారుణాతి దారుణంగా ఉన్నాయన్నారు. సంఘటన జరిగిన వెంటనే నిందితులను పట్టుకుంటామని ఒక స్టేట్ మెంట్ ఇచ్చేసి కంటితుడుపు చర్యగా మాట్లాడేసి చేతులు దులుపుకుంటున్నారన్నారు. అలాకాకుండా సంఘటనలు ఎందుకు,ఎలా జరుగుతున్నాయి? ఎలా అరికట్టాలన్న విషయాలపై జిల్లాల వారీగా వరుస సమీక్షలు నిర్వహించి పోలీసులకు ఆదేశాలు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ఎప్పుడూ కూడా మహిళలకు రక్షణ కల్పించలేని పరిస్థితులు ఏర్పడినప్పుడు ప్రభుత్వాలు పరిపాలన చేయడం కూడా శుద్ధదండగన్నారు.ఇప్పటికైనా కళ్ళు తెరచి మహిళల భద్రత విషయంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎక్కడా మాన భంగాలు, అత్యాచారాలు జరగకుండా, ప్రజలకు ధైర్యం, నమ్మకం కలిగేలా కఠిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. బద్వేలు సంఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. ఇటువంటి సంఘటనలకు పాల్పడే ఏ ఒక్కరికీ అటువంటి ఆలోచనలు రాకుండా ఉండేలా శిక్షించాలన్నారు. పోలీసులకు రాజకీయ నాయకులు పూర్తి స్వేచ్ఛను అందించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. పసిపిల్లలు, మహిళలపైన అత్యాచారాలు జరుగుచుండడం చాలా బాధ కలుగుతోందన్నారు. వరుసగా జరుగుతున్న సంఘటనల పట్ల ప్రభుత్వం తక్షణం స్పందించాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

# మేడం నాగేశ్వరరావు రీకాను మీటింగ్ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సుగ్గుల ప్రసన్న కుమార్





జనసముద్రంన్యూస్, అక్టోబర్21, పల్నాడు జిల్లా, మాచర్ల పట్టణము నందు వైభవ్ రెసిడెన్షియల్ కళ్యాణ మండపంలో రీజియన్ చైర్మన్ మేడం నాగేశ్వరరావు సభ అధ్యక్షత వహించి చీఫ్ గెస్ట్ గా విచ్చేసిన సుగ్గుల ప్రసన్న కుమార్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 2024లో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ పర్యావరణ పరిరక్షణ కొరకు సీడ్స్ బాల్స్ కోటి విత్తనాలను ఫారెస్ట్ లలో చల్లి, రోడ్ల వెంట, ఖాళీ ప్రదేశాల్లో చల్లి మొక్కలు పెరుగుటకు ఇంటర్నేషనల్ పిలుపు ఇచ్చిన వెంటనే ఇంటర్నేషనల్ అన్ని క్లబ్బులు సహకరించటం జరిగినది. దీనికి ఎలైట్ వరల్డ్ రికార్డ్ వారు అవార్డును కూడా అందించడం జరిగినదని వారు కొనియాడారు. రీజియన్ కాన్ఫరెన్స్ ప్రోగ్రామ్ అబ్జర్వర్ గా సోము సాయి ప్రసాద్ మాట్లాడుతూ వాసవి క్లబ్స్ లో చేరటం చాలా సంతోషదాయకమైన విషయం. అందరూ కూడా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలలో మంచి గుర్తింపు వస్తుందని క్లబ్బులో ఇన్సూరెన్స్ పాలసీలు చనిపోయిన కుటుంబాన్ని ఆదుకోవడం జరుగుతుందని వాసవి క్లబ్ సభ్యులు వీకేఎస్పీ లో చేరాలని తెలిపారు. గెస్ట్ ఆఫ్ హానర్ గా విచ్చేసిన భవిరిశెట్టి రామారావు మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యులకు వడ్డీ లేని రుణాలను వాసవి క్లబ్ అందిస్తుందని మంచి స్కీం అని తెలిపారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ మునగాల చిరంజీవి దంపతులు, వాసవి క్లబ్ మహిళలు కలిసి నేషనల్ ఫ్లాగ్ మరియు వాసవి మాత జెండాను వచ్చిన చీఫ్ గెస్ట్ కు అందజేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో గెస్ట్ ఆఫ్ ఆర్నర్స్ గా గవర్నర్ కొలిశెట్టి శివ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఇంటర్నేషనల్ నుండి ఎలైట్ వరల్డ్ రికార్డును మెడల్ ను అందించారని, ఇది చాలా శుభపరిణామం అని తెలిపారు .గెస్ట్ ఆఫ్ ఆనర్స్ గా క్యాబినెట్ సెక్రెటరీ తవ్వ నాగమల్లేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ అయితా ప్రసాద్, డిపిఓగా వెలుగూరి వెంకటేశ్వర్లు, జోన్ చైర్మన్ వంకాయల కృష్ణ , మాచర్ల నియోజకవర్గ ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు కొత్త మాసు శ్రీరామ్మూర్తి, వాసవి వృద్ధ ఆశ్రమం అధ్యక్షులు పోలిశెట్టి పిచ్చయ్య సభా కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. హోస్ట్ క్లబ్ గా మాచర్ల వాసవి క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవ టీం,కారంపూడి వాసవి క్లబ్, దుర్గి వాసవి క్లబ్, దాచేపల్లి వాసవి క్లబ్, తదితర క్లబ్బులు బ్యానర్ ప్రజెంటేషన్ చేసి రీజియన్ చైర్మన్ మేడం నాగేశ్వరావు చేతుల మీదుగా అవార్డులు అందుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ పుర ప్రముఖులు, మాచర్ల మహిళా వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.




# పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 21 గాంధారి మండలంలోని పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా (ఫ్లాగ్ డే) ని పురస్కరించుకొని పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించడం జరిగినది పోలీస్ అనేవారు దేశ సేవలో తమ సర్వస్వం అర్పించి దేశ ప్రజల కోసం దేశభద్రతే తమ ధ్యేయంగా ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే తమ విధి నిర్వహణలో ప్రాణాలకు సైతం పణంగా పెట్టి ఆపదలో ముందుండే వ్యక్తి పోలీస్ అని గుర్తు చేసుకున్నారు

# దారి పొడువున ధాన్యం ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు...?



రైతులు కష్టపడి వరి పంటలను పండిస్తున్నారు కానీ, వాటిని ప్రధాన రహదారుల వెంట ఆరబెట్టడానికి పోయడంతో వాహనదారులు ప్రమాదాలకు గురైతున్నారు. చిన్నశంకరంపేట మండలం గవ్వలపల్లి నుండి శాలిపేటకు వెళ్లే ప్రధాన రహదారి వెంట దారి పొడవునా ధాన్యం కుప్పలను పోశారు. రహదారి మధ్య వరకు ధాన్యం పోయడంతో వాహనదారులు నానా పాట్లు పాడుతూ ప్రయాణిస్తున్నారు. ఆదివారం రాత్రి సంగాయపల్లి వద్ద ఉన్న మూలమలుపులో ధాన్యం కుప్పను ఢీకొని ఓ యువకుడికీ తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు గవ్వలపల్లిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించారు. ధాన్యం కుప్పలను రహదారుల వెంట నుండి తొలగించాలని అధికారులను వాహనదారులు కోరుతున్నారు. ప్రమాదం జరిగితే బాధ్యులు ధాన్యం కుప్ప వారిదే: ఎస్ఐ నారాయణగౌడ్ ప్రధాన రహదారుల వెంట ధాన్యం కుప్పలు పోయకూడదు. రైతులు తమ వ్యవసాయ పొలాల వద్ద పంటలను ఆరబెట్టుకోవాలి. రోడ్డుపై ధాన్యం కుప్పలు పోసి వాటిని ఢీకొని ఎవరైనా ప్రమాదానికి గురైతే ఆ బాధ్యత ధాన్యం కుప్ప రైతుదే. రహదారుల వెంట ధాన్యం కుప్పలను తొలగించకపోతే చర్యలు తీసుకుంటాము.

# వృత్తి విద్య విద్యార్థులకు ముగిసిన ఇంటర్న్ షిప్



లక్కిరెడ్డి పల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 21

ఏపీ మోడల్ స్కూల్, ఇతర కాలేజీల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ఐటి పైన దసరా సెలవులు 12 రోజులు పాటు శిక్షణా తరగతులు నిర్వహించిన ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్ ముగిసినది కంప్యూటర్ పైన పూర్తి అవగాహన కలిగించే విధంగా సమగ్ర శిక్ష, ఐ టి ఆర్ సి ఆధ్వర్యంలో రాయచోటి లోని ఫైన్ ఆర్ట్స్ నందు ఇంటర్న్ షిప్ ప్రోగ్రాం నిర్వహించారు స్టూడెంట్స్ కూడా చాలా వరకు నేర్చుకుని వెళ్లారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రేఖ, ఒకేషనల్ టీచర్ లోకేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు



# సుంకర సత్తిరాజును సత్కరిస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, అక్టోబర్ 21,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, బయ్యనగూడెం గ్రామానికి చెందిన రైతు సుంకర సత్తిరాజుకు ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ డాక్టర్ ఐవి సుబ్బారావు రైతు నేస్తం పురస్కారం లభించింది. విజయవాడలో 20వ తేదీ నిర్వహించిన కార్యక్రమంలో స్వర్ణ భారత ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆయనను ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా సత్కరించారు. గో ఆధారిత వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తున్నందుకుగాను తనను స్వర్ణ భారతి ట్రస్ట్ వారు ఎం పిక చేసి సత్కరించినట్లు తెలిపారు. కార్యక్రమానికి ఆంధ్ర తెలంగాణ,కు చెందిన మంత్రులు హాజరయ్యారు అన్నారు.



# పోలీసు అమరవీరుల దినోత్సవం

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, అక్టోబర్ 21,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలోని పోలీస్ అమరవీరుల దినోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం.పోలీసు అమరవీరుల దినోత్సవ ర్యాలీ సోమవారం కొయ్యలగూడెంలో నిర్వహించారు. ఎస్ఐ వి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్టేషన్ ప్రాంగణంలోని పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి వారి ఆత్మల శాంతికై శ్రద్ధాంజలిలు ఘటించారు. ఇటీవల ఏలూరు జిల్లా అగిరిపల్లి వినాయక చవితి వేడుకలలో విధులు నిర్వహిస్తున్న సమయాన దండగను చేతిలో అమరుడైన గంధం నరేంద్ర మృతి పట్ల పోలీసులు నివాళులు అర్పించారు. ఆరుడైన నరేంద్రకు జోహార్లు అర్పిస్తూ ప్రకాశం కళాశాల విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించి గణేష్ సెంటర్లో మానవహారం నిర్మించారు. ఏఎస్ఐ ఎం సుబ్బారావు, హెడ్ కానిస్టేబుల్స్ జె సింహాచలం, టి బాబురావు, జయ కుమార్, మంగారావు,బాలకృష్ణ ,హేమ లత, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం22,అక్టోబర్,2024

# భక్తులకు వర్షాలు మరియు చలి వల్ల అసౌకర్యం లేకుండా చూడాలి



జనసముద్రంన్యూస్, అక్టోబర్21,
పల్నాడు జిల్లా, నాగార్జునసాగర్.

శ్రీ శ్రీ శ్రీ పురూరవ వంశ ముదిరాజ్ కోలి నిత్య అన్నదాన సమాజం శ్రీశైలం వారి ప్రత్యేక సమావేశం నాగార్జునసాగర్ లో 21.10.2024 అనగా సోమవారం జరిగింది. ఈ కార్యక్రమం సమాజం అధ్యక్షులు రోటం భూపతి ముదిరాజ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా భూపతి మాట్లాడుతూ ముదిరాజ్ కులానికి మంచి చేసే ఉద్దేశ్యం ఉన్న సంఘాలు తమతో కలిసి పనిచేయాలని, అందరూ కలిసి పని చేస్తే ముదిరాజ్ కులాన్ని ఇంకా అభివృద్ధి పథంలో నడపొచ్చని, ఎన్ని ముదిరాజ్ సంఘాలు ఉన్నా ముదిరాజ్ జాతి మాత్రం ఒక్కటేనన్నారు. వచ్చే కార్తీక మాసంలో భక్తులకు వర్షాలు మరియు చలి వల్ల అసౌకర్యం కలగకుండా చూడాలని, వేడి నీటి మిషన్లు, మంచినీటి మిషన్లు అన్ని పనిచేసే విధంగా చూడాలని తెలిపారు. వచ్చే నెలలో అఖిల పక్ష సమావేశం నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాజం ఫౌండర్ కమిటీ సంయుక్త కార్యదర్శి మాడెబోయిన గోపయ్య ముదిరాజ్ ఉపాధ్యక్షులు పోతురాజు వెంకటేశ్వర్లు, ట్రెజరర్ రాజు, కమిటీ సభ్యులు గడ్డం యల్లమంద , వెంకట నారాయణ, సత్య నారాయణ, సాయి, డా.జ్ఞానేశ్వర్, ప్రత్యేక ఆహ్వానితులు మాడెబోయిన గురు ప్రసాద్, కృష్ణ మోహన్ రాజు, చిట్టేటి నాగేశ్వరావు, కుల పెద్దలు ఈపూరు వెంకటేశ్వర్లు మరియు ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి మరియు సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



అక్టోబర్ 21 (జనసముద్రంన్యూస్ చింతపల్లి) చింతపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై,కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ నుంచి మంజూరైన ఒక్కొక్కరికి 100116 రూపాయల చొప్పున లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్.అనంతరం ఎమ్మెల్యే ని మండల తహసీల్దార్ శాలువాతో సత్కరించారు.
కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు పెళ్ళికి వరంగా మారిందన్నారు. అలాగే దేశంలోనే ఈ పథకం ఆదర్శంగా నిలిచిందన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి సహా నిధి నుంచి మంజూరైన 31 చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జయిని యాదగిరి రావు,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం,,మాజి ఎంపీపీ భవాని పవన్ కుమార్, మాజి జడ్పిటిసి హరి నాయక్,మాస భాస్కర్,చింతపల్లి మాజి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి , డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్,కొండల్ యాదవ్,సదనదన్, పిఏసిఎస్ చైర్మన్ వెంకటయ్య, జాలనర్సింహారెడ్డి,తాసిల్దార్రమాకాంత్శర్మ,పలువురు ప్రజప్రతినిధులు,కార్యకర్తలు, నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైనికుడి మృతికి నివాళి




జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, అక్టోబర్ 21,
ఏలూరుజిల్లా,కొయ్యలగూడెం మండలం, కొయ్యలగూడెం గ్రామంలో రావిపాటి ప్రవీణ్ కుమార్ భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్ విజయ కుమారి. (ఇన్సెట్లో ప్రవీణ్ కుమార్) హవాల్దర్ గా సేవలు అందించి భరతమాత ముద్దుబిడ్డగా ప్రవీణ్ కుమార్(40) కీర్తి సంపాదించారని పరింపూడి సర్పంచ్ ముప్పిడి విజయకుమారి పేర్కొన్నారు. కొయ్యలగూడెం గ్రామానికి చెందిన రావి పార్టీ ప్రవీణ్ కుమార్ ఆర్మీలో విధులు నిర్వహిస్తూ కొయ్యలగూడెం నుండి రాజస్థాన్ కి తిరిగి వెళుతున్న సమయంలో 20వ తేదీ రాత్రి వైజాగ్ రైల్వే స్టేషన్లో గుండెపోటు కి గురై మృతి చెందారు. దీంతో కొయ్యలగూడెంకి చేరుకున్న భౌతికకాయం వద్ద ప్రజాప్రతినిధులు స్వచ్ఛంద సంస్థల సభ్యులు ఆయన మృతి పట్ల సానుభూతి వ్యక్తం చేసి శ్రద్ధాంజలి ఘటించి భౌతిక గాయానికి నివాళులు అర్పించారు. ఆయనకు భార్య ఓ కుమార్తె కలరు.

# మాచర్ల పరిసర ప్రాంత ప్రజలకు ముఖ్య గమనిక పెదవి మరియు అంగిలి చీలిక బాధితులకు ఉచిత శస్త్ర చికిత్సలు






జనసముద్రంన్యూస్, అక్టోబర్20,
పల్నాడు జిల్లా, మాచర్ల.

మాచర్ల పట్టణంలోని కూరగాయల మార్కెట్ వద్ద ప్రభుత్వ ఆసుపత్రి నందు తేదీ: 22.10.2024 అనగా మంగళవారం నాడు డాక్టర్ సుధా & నాగేశ్వరరావు సిద్దార్థ దంత వైద్యశాల,చిన్న అవుట పల్లి, గన్నవరం మండలం, కృష్ణా జిల్లా – 521296 వారిచే వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుంది. ఈ వైద్య శిబిరం ద్వారా చిన్నపిల్లల నోటిలో పుట్టుకతో వచ్చిన సమస్యలు ( పెదవి చీలిక మరియు అంగిలి చీలిక ) కొరకు వైద్య సేవలు అందించబడును. ఈ వైద్య శిబిరంలో పల్నాడు జిల్లా అర్ బి ఎస్కే టీమ్ వారు మరియు దంత వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. ఏ ఉదయభాను ,కమ్యూనిటీ వైద్యశాల,మాచర్ల,పల్నాడుజిల్లావారు తెలియజేశారు. మరిన్ని వివరాలకు... 7675071079 మరియు 9886437520 నెంబర్ లలో సంప్రదించగలరని కోరారు.

# ఈ నెల 26వ తేదీ నుంచి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం : కొమెర




జనసముద్రంన్యూస్, అక్టోబర్21,
పల్నాడు జిల్లా, మాచర్ల.

తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం అక్టోబర్ నెల 26వ తేదీ నుంచి ప్రారంభం కానుందని మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదు100 రూపాయలతో తీసుకుంటే 5 లక్షలు ప్రమాద భీమా పార్టీ కల్పించనుందని, సభ్యత్వ నమోదు రుసుము ఎప్పటిలాగా 100రూ.లేనని, చనిపోయిన కార్యకర్తలకు మొదట 10వేల రూ.లు మట్టి ఖర్చుల నిమిత్తం ఇవ్వడం జరిగుతుందని, తర్వాత మిగిలిన ఇన్సూరెన్స్ సొమ్ము కార్యకర్త కుటుంబానికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త తప్పకుండా సభ్యత్వం తీసుకోవాలని దుర్గారావు కోరారు.

# న్యాయ విద్యార్థులకు న్యాయం చేయాలని జిల్లాలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కి ఫిర్యాదు

జనసముద్రం న్యూస్,21అక్టోబర్,అనంతపురం.
శ్రీకృష్ణదేవరాయవిశ్వవిద్యాలయంలోమూడు సంవత్సరాల న్యాయవిద్య ఆరు నెలలు ఆలస్యం తో పూర్తయింది. ఐదవ ఆరో సెమిస్టర్ విద్యార్థులు పరీక్షలు రాయాలంటే మరో సంవత్సరం వేచి ఉండాలి. దీనికి తోడు ఎక్కువమంది ఒక సబ్జెక్టుతో ఫెయిల్ అయ్యారు. దీంతో ఆరవ సెమిస్టర్ రివల్యూషన్ ఫలితాలు వెంటనే విడుదల చేసి ఒక సబ్జెక్టుతో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం వెంటనే ఇన్స్టెంట్ ఎగ్జామ్ నిర్వహించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ గారిని ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో కలిసి ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ గారు మాట్లాడుతూ ఈ సమస్య గురించి వెంటనే ఎస్కే యూనివర్సిటీ ఉపకులపతి అనిత గారితో మాట్లాడి మీ సమస్యను పరిష్కరిస్తానని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎన్జీవో నేచురల్ జస్టిస్ లీగల్ అసోసియేషన్ అధ్యక్షుడువడ్డె రామకృష్ణ,సభ్యులు,అనిల్,ఖాజా,భీమ,హేమంత్,త్యాగరాజు,మేకలచంద్ర, చెన్నరెడ్డి,మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ విద్యార్థుల కోసం ఎందాకైనా పోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.
ఇదే సమస్య గురించి శ్రీకృష్ణదేవరావు విశ్వవిద్యాలయ ఉపకులపతి అనిత రిజిస్టర్ రమేష్ బాబు గారి నీ కలిసి ఫిర్యాదు చేసాం. కావున వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరుకుంటున్నాం ఒకవేళ త్వరగా పరిష్కారం దొరక్కపోతే విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ మరియు హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషనర్ ని కలిసి మా సమస్యను తెలియజేసి మా సమస్యకు పరిష్కారం వచ్చేవరకు పోరాడుతామని నాయ్య విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో నేచురల్ జస్టిస్ లీగల్ అసోసియేషన్ సభ్యులు మరియు న్యాయ విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రూప్ 1 పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లను తనిఖీ








మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ 21: పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లను తనిఖీ చేసి ఏర్పాట్లు బాగున్నాయని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి అన్నారు.
సోమవారం నుండి ప్రారంభమైన గ్రూప్ -1 పరీక్షల నిర్వహణలో భాగంగా ఉప్పల్ లోని స్ఫూర్తి మహిళా డిగ్రీ కాలేజీ, వాగ్దేవి డిగ్రీ కాలేజీ, మేఘా మహిళా డిగ్రీ మల్కాజ్గిరి నేరేడుమెట్ భవాన్స్ కాలేజ్ కాలేజీలలో ఏర్పాట్లను తనిఖీ చేసి ఏర్పాట్లు బాగున్నాయని జిల్లా అదనపు కలెక్టరు (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి అన్నారు. పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తూ పరీక్షా కేంద్రాలలో తిరిగి పరీక్ష గదులను, సిసి కెమెరాల ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ షాపులను మూసి ఉంచారా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలకు కేటాయించిన సిబ్బంది ఫోన్లను కూడా పరీక్ష గదులలోనికి అనుమంతించకూడదని స్పష్టం చేసారు. తనిఖీలో భాగంగా మీడియాతో మాట్లాడుతూ మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలో 27 పరీక్షా కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాలలో 17,762 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, 1.30 గంటల లోపే అభ్యర్థులను అనుమతిస్తారని తెలిపారు. ప్రతి హాల్ లో 24 మంది అభ్యర్థులు మాత్రమే ఉండేలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జెఎన్ టియులో కస్టోడియన్లు, పోలీసు బందుబస్తుతో ప్రతిరోజు పరీక్షా పత్రాలను తీసుకురావడం జరుగుతుందన్నారు.

# యడం మరియు కాలవ వారి వివాహ నిశ్చితార్థం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు



రాయచోటి,జనసముద్రం న్యూస్ అక్టోబరు,21
రాయచోటిపట్టణం పిసిఆర్ కన్వెన్షన్ లో సోమవారం రోజు రాయచోటి పట్టణం మాసాపేట వాస్తవ్యులు యడం రమేష్ కుమార్తె శ్రావణి - కుమార్ తేజ (రాయచోటి పట్టణం లక్ష్మీపురం వాస్తవ్యులు టీచర్ కాలవ సుబ్బారాయుడు కుమారుడు)ల వివాహ నిక్షితార్థం వేడుకలకు రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు

# మానవత్వాన్ని చాటిన కానిస్టేబుల్ సుబ్రమణ్యం



లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం అక్టోబర్ 21

మండలంలోని ప్రధాన కేంద్రమైన లక్కిరెడ్డిపల్లి టౌన్ నందు గుర్తుతెలియని వ్యక్తి ప్రమాదవశాత్తు జిల్లా పరిషత్ హై స్కూల్ ఎదురుగా కల్పలత ఫ్యాన్సీ స్టోర్ ప్రక్కన బండరాయి పైన పడటంతో తలకు బలమైన గాయం అయి నడవలేని స్థితిలో ఉన్నటువంటి ఆ వ్యక్తిని ఆ పరిసర ప్రాంతాల్లోనే విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం మానవతా దృక్పథంతో అతని లేపి ఆటోలో చికిత్స నిమిత్తం గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించడం జరిగినది ఈ దృశ్యాన్ని చూసిన ప్రజలు కానిస్టేబుల్ సుబ్రమణ్యాన్ని శభాష్ పోలీస్ అని మెచ్చుకుంటున్నారు

# ఘనంగా వాల్మీకి జయంతి



జనసముద్రం న్యూస్,21అక్టోబర్,ఆత్మకూరు.
ఆత్మకూరు లో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకొన్న వాల్మీకి సోదరులు &వాల్మీకి యూత్ ఈ కార్యక్రమంలో మండల లో వున్న వాల్మీకి కుటుంబసభ్యులు మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# నాణ్యతలేని డ్రైనేజీ నిర్మాణం

## కొయ్యలగూడెం మండలం రేపల్లెవాడలో మట్టి కలిసిన ఇసుకను కాంక్రీట్ లోకి వాడుతున్న దృశ్యం.





జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, అక్టోబర్ 21,
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, రేపల్లెవాడ గ్రామంలో నాణ్యత ప్రమాణాలు లేకుండా నిర్మిస్తున్న డ్రైనేజీ., రేపల్లెవాడ గ్రామంలో నిర్మిస్తున్న డ్రైనేజీ నాణ్యత ప్రమాణాలు లేకుండా పోయాయని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. మండల పరిషత్ విధులు సుమారు ఐదు లక్షల రూపాయలతో దీని నిర్మాణం చేపట్టగా 155 మీటర్ల మేర పొడవు, ఇరువైపులా కాంక్రీట్ గోడలతో కలిపి ఐదు అడుగుల వెడల్పుతో డ్రైనేజీ నిర్మాణం చేయాల్సి ఉంది. అయితే నిర్మాణానికి ఉపయోగిస్తున్న సిమెంట్ మొదలుకొని ఇసుకలో నాణ్యత ప్రమాణాలు లేకుండా ఉన్నాయి. మట్టితో కలిసి ఉన్న ఇసుకను డ్రైనేజీ నిర్మాణానికి వినియోగిస్తుండడంతో నాణ్యత లేకుండా పోయిందని అరోపిస్తున్నారు. సుమారు రెండు దశాబ్దాల కాలంగా డ్రైనేజీ ఏర్పాటు కోసం ఎదురుచూస్తున్నామని అన్నారు. ఆర్డబ్ల్యూఎస్ శాఖ పర్యవేక్షణలో దీని నిర్మాణం కొనసాగుతుంది. సంబంధించిన శాఖ అధికారులు పర్యవేక్షించి నమిత ప్రమాణాలను పాటించి డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# సిఎస్ఆర్ నిధులు విడుదల చేసి ఏపీని ఆదుకోండి పెట్రోలియం కార్యదర్శి పంకజ్ జైన్ కు విజ్ఞప్తి చేసిన ఏలూరు ఎంపీ మహేష్ కుమార్,



జనసముద్రం న్యూస్, అక్టోబర్ 21
కొయ్యలగూడెం మండల రిపోర్టర్,

రాష్ట్ర విభజన అనంతర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఏపీకి ప్రత్యేకంగా సిఎస్ఆర్ నిధులు విడుదల చేసి ఆదుకోవాలని పెట్రోలియం కార్యదర్శి పంకజ్ జైన్ కు ఏలూరు ఎంపీ, ఇంధనం మరియు సహజవాయువు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు దిల్లీలోని ఆయన కార్యాలయంలో సోమవారం పెట్రోలియం కార్యదర్శిని కలిసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వినతిపత్రం అందజేసి, పరిస్థితిని వివరించారు. అలాగే ఏపీలో ఇంధనం మరియు సహజవాయువు శాఖ పరిధిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి దృష్ట్యా నిధులు విడుదల చేయడంలో ప్రాధాన్యత కల్పించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విన్నవించారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వివరించిన సమస్యలను సావధానంగా విన్న పెట్రోలియం కార్యదర్శి పంకజ్ జైన్ సానుకూలంగా స్పందించారు. నిధులు విడుదల చేయడంతో పాటు ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని పంకజ్ జైన్ హామీ ఇచ్చినట్లు ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు.

# ఉపాధి హామీ పనులలో అవకతవకలు లేకుండా చూడాలి: ఎమ్మెల్యే జూలకంటి



జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,
మాచర్ల , అక్టోబర్ 21.

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో అవకతవకలు లేకుండా చూడాలని,జిల్లాఉపాధిహామీఅధికారులకు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి సూచించారు.
సోమవారం పంచాయతీరాజ్ అతిథి గృహంలో జిల్లా ఉపాధి హామీ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన వారికి పలు సూచనలు చేశారు. పని అడిగిన ప్రతి కూలీ కి పని కల్పించాలని , పని లేదు అంటూ ఎవరు అనకూడదని ఆయన అన్నారు. గ్రామాల్లో మరియు పట్టణాల్లో పచ్చదనం పెంపొందించడానికి విరివిగా చెట్లు నాటాలని, ఉపాధి పనులు కేటాయింపులలోను, నిర్వహణలోనూ అక్రమాలకు తావు లేకుండా చూడాలన్నారు. ఉపాధి పనుల వల్ల కూలీలతో పాటు ఆ పని ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని సూచించారు.

# ప్రజావాణి కార్యక్రమం



జనసముద్రం న్యూస్,అక్టోబర్ 21, జైపూర్:
జైపూర్ తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం రోజున తహసిల్దార్ వనజ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ గౌడ్ ఎంపీ ఓ శ్రీపతి బాపూరావు మండల విద్యాధికారి శ్రీనివాస్ మిషన్ భగీరథ డిప్యూటీ ఇంజనీర్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్ జిల్లా ఉచిత న్యాయ సేవ సాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు





జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి
కరీంనగర్ జిల్లా ఉచిత న్యాయ సేవ సాధికార సంస్థ అవగాహన సదస్సు లో పారా లీగల్ వాలంటీర్ లకు లీగల్ సెక్రటరీ (జడ్జి) వెంకటేశం చట్టాల పై జిల్లా లోని వివిధ మండలాల నుండీ వచ్చిన వాలంటీర్ లకు ముఖ్యంగా డ్రగ్స్,పోక్స్ గృహ హింస సినియర్ సిటిజెన్ వివిధ చట్టాల పైన అవగాహనా కల్పించారు. ఈ సమావేశంలో డిఫెన్స్ అడ్వకేట్ మహేష్, చైల్డ్ లైన్ కోర్డినేటర్ సంపత్, వయోవృదుల శాఖ పి వి. రంగయ్య మరియు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనర్ డా. రఘు రామ రాజు, లీగల్ అడ్వైసార్ సరిత మరియు కేశపట్నం లీగల్ వాలంటీర్ సంధ్యల వెంకన్న, సైదాపూర్ మండలం పారా లీగల్ వాలంటీర్ చల్లూరి రాజు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు గా చెవిటి ఎన్నిక పట్ల హర్షం..

## సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్



తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 21 జనసముద్రం న్యూస్
సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం గుమ్మడ వెల్లి గ్రామానికి చెందిన సూర్యాపేట జిల్లా పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులుగా నియమించడం జరిగింది. నాపై నమ్మకం ఉంచి నియమించిన సీఎం రేవంత్ రెడ్డికి మంత్రులకు మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు నాకు సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ప్రతి రైతుకు న్యాయం జరిగేలా వెన్నంటే ఉంటానని రైతులకు ఏ సంక్షేమ పథకాలు వచ్చిన తప్పక అందిస్తానని ధీమా వ్యక్తం చేశారు తుంగతుర్తి నియోజకవర్గం మరియు సూర్యాపేట నియోజకవర్గంలో ప్రజలు కార్యకర్తలు రైతులు వర్షం వ్యక్తం చేశారు

# తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ ను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి



తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 21 జనసముద్రం న్యూస్
సూర్యాపేట జిల్లా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా సన్మానించారు శాసనసభ్యులు మందుల శామ్యూల్ నియోజకవర్గ సమస్యలపై కలసిన సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఇండస్ట్రియల్ పార్క్ఐ, తిరుమలగిరి కి జూనియర్ కాలేజీ, చెక్ డ్యామ్ ల నిర్మాణం బిక్కేరు వాగుకు గోదావరి జలాలు తీసుకువచ్చి నియోజకవర్గానికి పలు అభివృద్ధికి పనులకు
కృషి చేసినందుకు గాను మర్యాదపూర్వకంగా ప్రశంసిస్తూ అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన వెంట పురపాలక శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తో కలిసి ఘనంగా సన్మానించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు

# శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమం




చొప్పదండి(జనసముద్రం న్యూస్):
చొప్పదండిపట్టణంలో స్థానిక శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో నిర్వహించిన డ్రగ్స్నిర్మూలనకార్యక్రమంలోకరీంనగర్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భాస్కర్ మాట్లాడుతూ
పిల్లల ఉజ్వల భవిష్యత్తులో డ్రగ్స్ ఆటంకంగా మారుతుందని, చాలామంది విద్యార్థి దశలోనే గంజాయికి బానిసలు అవుతున్నారని, ఇలాంటి వారు వారి జీవితం నాశనం చేసుకుంటున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల అందరిచే డ్రగ్స్ నిర్మూలన ప్రతిజ్ఞని చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అమీరి శెట్టి రత్నాకర్ రెడ్డి ఐసీపీస్ కవిత, పరివర్తన మాలతి మేడం అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గారితో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం"



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ కొలిమికుంట భూపాలపట్నం వెదురుగట్ట చొప్పదండి గ్రామాల్లో సహకార సంఘం, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గారితో కలిసి ప్రారంభించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. అనంతరం ఆయన మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గంలోని రైతాంగం ఇబ్బందిపడకుండా కంటికి రెప్పలా కాపాడు కుంటామని, రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులుధాన్యంఅమ్మిమద్దతుధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన రైతులు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తేమశాతం వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమన్నా ఇబ్బందులు ఎదురైతే మా దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేస్తామని, చివరిగింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్కలెక్టరులక్ష్మీకిరణ్,అధికారులు,ప్రజాప్రతినిధులు ,కాంగ్రెస్పార్టీనాయకులు,కార్యకర్తలు,రైతులుపాల్గొన్నారు.

# జీవో నెంబర్ 29 రద్దు చేస్తూ గ్రూప్ 1 అభ్యర్థులకు న్యాయం చేయాలని బిజెవైఎం అధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



జనసముద్రం న్యూస్ : అక్టోబర్ 21 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)
పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని కమాన్ చౌరస్తాలో సోమవారం రోజు బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు కృష్ణవంశీ , మండల అధ్యక్షుడు ఉమేష్ ఆధ్వర్యంలో గ్రూప్ వన్ అభ్యర్థులకు న్యాయం చేయాలని మరియు బిసి, ఎస్సీ ఎస్టీ లకు వ్యతిరేకంగా తెచ్చిన జీవో నెంబర్ 29 రద్దు చేయాలని కోరుతూ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగినది. బిజెపి బిజెవైఎం నాయకులు మాట్లాడుతూ టీఎస్ పిఎస్ సి నియమాలకు విరుద్ధంగా సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ వన్ లో ఓబీసీలకు ఎస్సీ , ఎస్టీ లకు అన్యాయం చేస్తూ కేవలం ఓసీలకు మాత్రమే న్యాయం చేసేలా వచ్చిన జీవో నెంబర్ 29 రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. గ్రూప్ 1 అభ్యర్థులకు న్యాయం చేయాలని బిజెపి ఆధ్వర్యంలో కోరుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షీలారపు పర్వతాలు అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, పట్టణ అధ్యక్షుడు కావేటీ రాజగోపాల్, మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్, ఈర్ల శంకర్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉప్పు కిరణ్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రమేష్,ఎర్రల్ల శ్రీకాంత్,గుడ్ల సతీష్, పెరిక సాగర్, వంశీ, గదాసి సతీష్, వేణు పలువురు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి




జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట్ మండలం మెదక్ జిల్లా.
క్యాన్సర్వ్యాధిపైప్రతిఒక్కరికి అవగాహన కలిగిఉండాలనిచిన్నశంకరంపేటమండల వైద్యాధికా రి సాయి సి ంధు తెలిపారు.
సోమవారం స్థానిక ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ అవేర్నెస్ ప్రోగ్రాము నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులకు లైన్స్ క్లబ్ వారు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు బుర్కా నాగరాజు, ప్రధాన కార్యదర్శి రామచంద్రం, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో బిజెపి నమో స్టాల్ ప్రారంభించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లాలు నాయక్..




అక్టోబర్ 21 (జనసముద్రంన్యూస్ చింతపల్లి).
చింతపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ అధ్యక్షతన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం కేంద్రం నమో స్టాల్ ఏర్పాటు చేయటం జరిగింది ప్రారంభించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాల్ నాయక్ మాట్లాడుతూ నరేంద్ర మోడీకిమద్దతుగాభారతీయ జనతా పార్టీలో చేరాలనుకునే వారికి ప్రతి మండల కేంద్రాలలో అందరికీ ప్రజలకు అందుబాటులో నమో స్టాల్ పేరుతో సభ్యత్వ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి కేవలం మూడు రోజులు మాత్రమే ఉన్నది కావున నమోదు ప్రక్రియ మండలంలో వేగవంతం చేసి దేవరకొండ నియోజకవర్గం లో చింతపల్లి మండలం అత్యధిక సభ్యత్వ నమోదు చేయాలని కార్యకర్తలను కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి వెన్నం శేఖర్ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కుంభం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు కనిగిరి గోవర్ధన్, బీజేవైఎం మండల అధ్యక్షులు కుందేల శ్రీశైలం యాదవ్ బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గజ్జఅభినవ్గౌడ్,,బూతు అధ్యక్షులు మొర వెంకటరమణ,, మొగిలమోని రవి,, పాలకూర రాజు,, గడ్డి మహేందర్, మేకల నరసింహ తదితరులు పాల్గొన్నారు

# పట్టభద్రులకు భవిష్యత్తులో తప్పనిసరి సహకరిస్తాను.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి.



జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట:అక్టోబర్ 21:
పట్టభద్రులకుభవిష్యత్తులోతప్పనిసరిగాసహకరిస్తానని, నిరుద్యోగుల తరుపున పోరాటం చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక కేఎస్ ఆర్ పంక్షన్ హాల్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశానికి హాజరై మాట్లాడారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.....
పట్టభద్రులకు భవిష్యత్తులో తప్పనిసరి సహకరించి నిరుద్యోగ భృతి పొందేలాగా పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు లక్షట్ పేటలో KSR ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయ సమావేశంలో దీపావళి కానుకగా "ఆల్ ఫోర్స్" సంస్థ నుండి ఒక యాప్ ను విడుదల చేస్తున్నామని తెలిపారు. నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా అభ్యర్థిగా బరిలోనిలిచిన నన్ను పట్టభద్రులందరూసహకరించి గెలిపించాలని కోరారు.

# ఘనంగా ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జారిపాటి జైపాల్ పుట్టినరోజు వేడుకలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 21
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో దైవ కృప అర్ఫెన్స్ లో టిపిసిసి ఓబీసీ సెల్ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రాందాసు ఆధ్వర్యంలో ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జేరిపాటి జైపాల్ పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకొని దైవ కృప అనాథ ఆశ్రమమలో లో కేక్ కట్ చేసుకుని పిల్లలకు బుక్స్ పెన్నులు పంపిణీ చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి ఆరెంద్ర వెంకటేశ్వర్లు, ఓబీసీ సెల్ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ రాందాస్ మాట్లాడుతూ....
తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక అన్ని వర్గాలకు పెద్దపీట వేసింది. ముఖ్యంగా బీసీ కులాల్లో అత్యంత వెనుకబడిన ఎంబీసీ కులాల్లో ఒక కార్పొరేషన్ను ఏర్పాటు చేసి కార్పొరేషన్ లో ఆ కులాలకు సంబంధించిన వ్యక్తిని ఎంపీసీ చైర్మన్ గా పెట్టడం ఎంతో సంతోషమని, వారు ఎంబీసీ కులాల్లో ఉన్నటువంటి అన్ని వర్గాలను గుర్తించి ఆ కులాలు విద్యాపరంగా, ఆర్థిక పరంగా, సామాజికపరంగా, అభివృద్ధికి ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున వారిని ఆదుకోవాలని ఈ యొక్క కార్యక్రమంలో మాట్లాడటం జరిగింది.
ఈ కార్యక్రమమలో పాల్గొన్నవారు
టౌన్ ప్రధాన కార్యదర్శి, బండారు చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంతోష్, బిజిని, రమేష్, అనిల్, శ్రీనివాస్, సురేష్,

# తెలంగాణలో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య ..!



కూకట్ పల్లి ప్రతినిధి జన సముద్రం అక్టోబర్ 21
తెలంగాణలో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య తెలంగాణలో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందనే అంశం కలకలం రేపుతోంది. ఇది సూసైడా, లేక కుట్ర ఏదైనా ఉందా అనే సందేహాలు వస్తున్నాయి. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బాచుపల్లి లోని నారాయణ కాలేజ్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న అనూష (17) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుందనే అంశం కలకలం రేపుతోంది. కాలాజీ యాజమాన్యం వ్యవహార శైలిపై అనుష తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తమ కూతరు సూసైడ్ చేసుకునేంత బలహీనురాలు కాదని అంటున్నారు.

# 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్ ఫేస్ 2 లో

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం అక్టోబర్ 21
నివసించే దండంపల్లి రామస్వామి కి షుగర్ వ్యాధి కారణంగా ఇటీవల సర్జరీ చేసి కాలు తీసివేయడం జరిగింది. నడవలేని స్థితిలో ఉన్న రామస్వామికి హోప్ ఆఫ్ హంగర్ చారిటబుల్ ట్రస్ట్ సంస్థ వారి సహకారంతో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా వీల్ చైర్ మరియు నిత్యావసర సరుకులు అందించడం జరిగింది. కార్పొరేటర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి తమ డివిజన్ లోని పేద ప్రజలకు సేవ చేస్తున్న హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్యకు మరియు వారి బృందానికి కృతజ్ఞతలు తెలియచేసారు. రానున్న రోజుల్లో కూడా సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగించాలని సంస్థ వారిని కోరారు. కార్యక్రమంలో మరేళ్ల శ్రీనివాస్, భిక్షపతి, మధులత, మీరయ్య, నరసింహులు, మల్లీశ్వరి, వెంకటేశ్వరరావు, రవి కిరణ్, అమూల్య, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం- అక్టోబర్ 21
124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని కమలమ్మ కాలనీలో పదహారు లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసిప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు.
రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పాండుగౌడ్,జిల్లా గణేష్, శివరాజ్ గౌడ్, కె.నరసింహులు, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram



# నందమూరి బాలకృష్ణ నీ పద్మభూషణ్ కి నామినేట్ చేసిన ఏపీ కూటమి ప్రభుత్వం

జనసముద్రంన్యూస్, అక్టోబర్21.
సినీ హీరో మరియు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ని పద్మ భూషణ్ కి ఏపీ కూటమి ప్రభుత్వం నామినేట్ చేయడం జరిగింది.

# రైతు కోసం తానా అనే నినాదంతో పలు సేవా కార్యక్రమాల్లో తానా బృందం

జనసముద్రం న్యూస్ న్యూస్ ,
కృష్ణా జిల్లా బ్యూరో ఇన్చార్జ్
పెనమలూరు నియోజకవర్గం,
కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకవర్గంలో స్థానిక పెనమలూరు హైస్కూల్ లో నందు తానా ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ ఠాగూర్ మల్లీనేని ఆధ్వర్యంలో పేదలకు 300 మందికి కంటి పరీక్షలు నిర్వహించిన రోటరీ యాజమాన్యం ఈ సందర్భంగా ఠాగూర్ మల్లినేని మాట్లాడుతూ..



గత పది సంవత్సరాల నుంచి పెనమలూరులో వైద్య శిబిరాలు, రైతులకు పవర్ స్ప్రేర్, మహిళలకు కుట్టు మిషన్లుఅందించాము అని తానా సేవలను కొనియాడారు అంతేకాకుండా పేద విద్యార్థులకు తానా తరపు నుంచి ప్రత్యేక స్కాలర్షిప్స్ అందిస్తున్నామని..ఉయ్యూరు రోటరీ క్లబ్ ద్వారా ఈరోజు అందరికీ కంటి వైద్య పరీక్షలు నిర్వహించి 7వ తారీఖున అవసరమైన వారికి ఆపరేషన్లు చేయిస్తామని తెలిపారు.
ఏడాది డిసెంబరులో రెండు తెలుగు రాష్ట్రాలలో చైతన్య స్రవంతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని,
ఇప్పటివరకు మూడు మిలియన్ డాలర్లు ఫండ్ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు అనంతరం ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ వైద్యుల బృందం పాల్గొన్నారు రానున్న రోజుల్లో పేద ప్రజలకే కాకుండా ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇబ్బందీ పడుతున్నవిద్యార్థులకుతానాసేవలుపూర్తిసహాయసహకారాలు అందిస్తాం అని తానా ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ మల్లీనేని ఠాగూర్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు

# మాకు రోడ్డును వేయండి మహా ప్రభో




లక్కిరెడ్డిపల్లె రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 21
రాయచోటివేంపల్లిరోడ్డుఏ ముహూర్తాన ప్రారంభమైందో గానీ ప్రారంభమై మూడున్నర సంవత్సరం అయింది పని ప్రారంభించిన ప్రతిసారి అడ్డంకులు ఏర్పడుతూనే ఉన్నాయి మొదటసారి రోడ్డు పని ప్రారంభించినప్పుడు ఒక సంవత్సరంలోనేరోడ్డు పని వేగంగా జరిగి 70 శాతంవరకుపూర్తయింది తర్వాతకాంట్రాక్టర్చనిపోవడంతో సమస్య మొదలైంది ఆ తర్వాత కాంట్రాక్టర్లు మారినప్పటికీ అభివృద్ధి మాత్రం శూన్యం ప్రస్తుతం తుఫాన్ కారణంగా రోడ్డు మొత్తం అస్తవ్యస్తంగా, గుంతలు గుంతలు గా మారింది ఆ గుంతల్లో బురద నీరు చేరి ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, ఈ దారింటి వెళ్లాలంటేనే బెంబేలెత్తిపోతున్నారు ద్విచక్ర వాహనదారులు రాయచోటికి వెళ్లే సమయంలో బస్సు, లారీ ఇలాంటి పెద్ద వాహనాలు వస్తే పక్కన వెళ్తున్న ద్విచక్ర వాహదారులపైన, పాద చారుల పైన బురదంత వారి పైన పడుతుంది అందువలన ప్రజలు ఈ రోడ్డుమీద వెళ్లాలంటేనే భయపడుతున్నారు ఇప్పటికైనా ఆ కాంట్రాక్టర్లు, అధికారులు, రాజకీయ నాయకులు దయచేసి రోడ్డు పని ప్రారంభించాలని ముఖ్యంగా ఉద్యోగస్తులు ,ప్రజలు కోరుకుంటున్నారు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం కూడా జరిగింది ఆయన స్పందిస్తూ నేను కూడా ఈ రోడ్డును రావాలంటే చాలా ఇబ్బందిగా ఉంది కాంట్రాక్టర్ తో మాట్లాడాను తొందరగా పని ప్రారంభిస్తారని తెలియజేశాడు

# న్యాయస్థానముల సీనియర్ సివిల్ జడ్జి దొర గారికి అర్జీ అందించిన చిన్నారి మహాలక్ష్మి

ఓబులవారిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 21.
ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్క వారి పల్లి నుండి 2: 5కీ. మీ దూరంలో ఉన్న కులం ,మతం, డబ్బు, రాజకీయం, సంబంధంలేని ప్రశాంతమైన జీవితం గడుపుతున్న ప్రాంతం కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం ఆకస్మికంగా సందర్శించిన న్యాయస్థానముల దొర గారికి అనేక నమస్కారాలతో తల్లి తండ్రి లేని పేద విద్యార్థినికి విద్యాభ్యాసమునకు ఇబ్బంది లేకుండా ఆధార్ మంజూరు చేయించండి అని న్యాయస్థానముల దొర న్యాయాధిపతి సీనియర్ సివిల్ జడ్జి తేజ సాయి వారికి అర్జీని అందించిన చిన్నారి దొరవారి మాటల ద్వారా సంబంధిత అధికారులకు సిఫారసు చేసి వీలైనంత తొందరలో ఆధార్ మంజూరు చేయిస్తానని హామీ



ఇచ్చారు న్యాయస్థానముల దొర సీనియర్ సివిల్ జడ్జ్ తేజ సాయి వారు చిన్నారి మహాలక్ష్మిని విచారిస్తూ వసతులు మెరుగైన వసతులు ఉన్నట్లు చిన్నారి మహాలక్ష్మి ద్వారా న్యాయస్థానంల దొర సీనియర్ సివిల్ జడ్జ్ తేజ సాయి ఆకస్మికతనిఖీలలోభాగంగావిచారణద్వారాతెలుసుకున్నారు

# చిరస్మరణీయుడు విద్వాన్ విశ్వం



జనసముద్రంన్యూస్,21అక్టోబర్,అనంతపురం.
విద్వాన్ విశ్వముగా ప్రసిద్ధి చెందిన మీసరగండ విశ్వరూపచారిగొప్పసాహితీవేత్తగా,పత్రికాసంపాదకుడుగా , రాజకీయవేత్తగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా కీర్తి ప్రతిష్టల అందుకున్న విద్వాన్ విశ్వం గారు రాయలసీమ సౌందర్యాన్ని విషాదాన్ని తన కావ్యాలలో చిత్రించిన అక్షర యోధుడు అని సాహితీ ప్రియులు కొనియాడారు.
విద్వాన్ విశ్వం గారి 109వ జయంతి సందర్భంగా మహాకవి గుర్రం జాషువా సాహిత్య పీఠం మరియు తెలుగు వెలుగు సాహితీ సేవా సంస్థ సంయుక్త నిర్వహణలో స్థానిక విశాలాంధ్ర బుక్ హౌస్ నందు విద్వాన్ విశ్వం గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా తెలుగు వెలుగు సాహితీ సేవా సంస్థ అధ్యక్షులు టీవీ రెడ్డి ప్రసంగిస్తూ, విద్వాన్ విశ్వం గారు రాయలసీమ ప్రాంత ఉన్నత్యాన్ని అనంతపురం ప్రజల స్థితిగతులను అనేక కావ్యాల ద్వారా తెలుగు సాహిత్యానికి అందించారని కొనియాడారు.
శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అకడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ నానీల నాగేంద్ర ప్రసంగిస్తూ, ఒకనాడు, వీరి కన్య, పెన్నేటి పాట, మాణిక్య వీణ తదితర రచనల ద్వారా తెలుగు సాహిత్యంలో కీర్తి గడించిన అక్షర యోధులు అని కొనియాడారు.
మహాకవి గుర్రం జాషువా సాహిత్య పీఠం ప్రధాన కార్యదర్శి హెచ్ నాగలింగ మాట్లాడుతూ, విద్వాన్ విశ్వం పత్రికా సంపాదకుడిగా, రాజకీయ నాయకునిగా, తరిమెల గ్రామం నుండి ఎదిగిన మహనీయుడు అన్నారు.
నవ్య సాహిత్య మాల అనే ప్రచురణ సంస్థను ఏర్పాటు చేసి నవ్య సాహితీ అనే పత్రికకు సంపాదకత్వం వహించడమే కాకుండా మీ జాన్, ఆంధ్ర పత్రిక, ఆంధ్ర పత్రిక, ప్రజాశక్తి మొదలైన పత్రికలకు సంపాదకత్వం వహించి సమాజాన్ని జాగృత పరచిన గొప్ప పత్రిక సంపాదకుడని, విలువలతో కూడిన వ్యక్తిత్వంతో మూర్తి భావించిన వ్యక్తి అని పలువురు వక్తలు కొనియాడార
కార్యక్రమంలో టీవీ రెడ్డి, డాక్టర్ నానీల నాగేంద్ర, హెచ్ నాగ లింగయ్య, గంగిరెడ్డి గారి అశ్వర్థ రెడ్డి విశాలాంధ్ర బుక్ హౌస్ సిబ్బంది పాటిల్ హరీష్, చెట్ల ప్రవీణ్, శ్రీనివాసులు, మస్తానప్ప, విజయ భాస్కర్ రెడ్డి, వడ్డే సుధాకర్ తదితరులు హాజరై విధ్వాన్ విశ్వం గారి సాహితీ సేవను కొనియాడారు.

# పవన్ కళ్యాణ్ మాటను.. నిలబెట్టు కున్న “మాధవరం పోడు గ్రామం ప్రజలు”...!!

**- సెంట్రల్ గవర్నమెంట్ నిధులతో..!! “పల్లె పండగ”.. కార్యక్రమం జరుగుతున్నది, మోడీ, బాబు, పవన్ ఫోటోలు పెట్టుకుని పని ప్రారంభించండి..!!**
**- మాధవరం పోడు గ్రామంలో బిజెపి నాయకుడు..!! “గూడూరు సుబ్రహ్మణ్యం రాజు”.. చేతుల మీదుగా సిమెంట్ రోడ్డు వర్క్ప్రారంభించిన ఎన్ డి ఏ కూటమి నాయకులు, ప్రజలు..!!**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
అక్టోబర్ 22 జనసముద్రం న్యూస్
అన్నమయ్యజిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని మాధవరం పోడు గ్రామంలో పల్లి పండగ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగినది. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకుడైన గూడూరు సుబ్రహ్మణ్యం రాజు చేతుల మీదుగా టెంకాయ కొట్టించి,గ్రామంలోని రోడ్డు పనులు ప్రారంభించడం



జరిగినది. ఎన్డీఏ కూటమి నాయకులు గ్రామ ప్రజలు ఈ నిర్ణయం తీసుకోవడం లో రాష్ట్రంలోనే.. “తొలి గ్రామంగా”.. చెప్పుకోవచ్చు, ఆంధ్ర రాష్ట్ర డిప్యూటీ సీఎం మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి “పవన్ కళ్యాణ్ మాటను” తూచా తప్పకుండా పాటించినటువంటి ఏకైక గ్రామం ఈ మాధవరం పోడు గ్రామంగా చెప్పవచ్చునని ఎన్డీఏ కూటమి కార్యకర్తలు, ప్రజలు చెప్పుకొచ్చారు.. అంతేకాక ప్రజల్లోనే ఇటువంటి అధినాయకుడు యొక్క నిర్ణయాన్ని తూచా తప్పకుండా పాటించడం ఆ గ్రామములోని ఎన్డీఏ కూటమి నాయకులు యొక్క ఐక్యతకు నిదర్శనంగా భావించవచ్చు అంటున్న విశ్లేషకులు... ప్రతి గ్రామంలో ఎన్డీఏ కూటమి నాయకులు పల్లి పండగ లో కూటమి ఏజెంట్లని కార్యకర్తలని ఆ పంచాయతీ యొక్క నాయకులని తప్పనిసరిగా ప్రోగ్రాంలో పాల్గొనేటట్టు వారికి ఇన్ఫర్మేషన్ తెలియజేసి పల్లి పండగ ప్రోగ్రామ్ ని హైలెట్ చేయాలని అధినాయకులు ఎన్డీఏ కూటమి పెద్దలు తెలియజేయడం జరిగినది
ఈ కార్యక్రమానికి మాధవరం పోడు గ్రామం ఎన్డీఏ కూటమి పెద్దలు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు ఎన్డీఏ కూటమి ఏజెంట్ లు పాల్గొనడం జరిగినది..

# పేదఆర్యవైశ్యుల అభివృద్ధికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కృషి : వి సి ఇ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ప్రసన్న రావు.

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,
మాచర్ల, అక్టోబర్ 21.
పేద, మధ్యతరగతి వారి అభివృద్ధి కోసం, వారికి తమ వంతు సహాయ సహకారాలందించేందుకు కల్వకుంట్ల చంద్రశేఖర్ గుప్తా, హైదరాబాద్ లో1961లో వాసవిక్లబ్ సేవా సంస్థను స్థాపించటం జరిగిందని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సగ్గుల ప్రసన్న రావు అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక వైభవ రెసిడెన్సిలో మేడం రికాన్ వైభవం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రీజియన్ చైర్మన్–5 మేడం నాగేశ్వరావు అధ్యక్షత వహించారు. ప్రసన్న రావు మాట్లాడుతూ వాసవి క్లబ్ 11 మందితో ప్రారంభించి, నేడు వేలాది క్లబ్లతో లక్షలాది మంది సభ్యులతో 100 కోట్లకు పైగా నగదుతో తమ సేవలను అందిస్తుందన్నారు. వాసవి క్లబ్ డిస్టిక్ 204ఎ గవర్నర్ కె శివ సుబ్రహ్మణ్యం, క్యాబిన్ సెక్రెటరీ నాగమల్లేశ్వరరావు, వైస్ గవర్నర్ సూరే వెంకట కోటిలింగం, వెంకటప్పారావు, డిస్టిక్ క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ అనిత వెంకటప్రసాద్,



డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ వెలుగూరి వెంకటేశ్వర్లు, మునగాల చిరంజీవి, బవిరిశెట్టి రామారావు మాట్లాడుతూ కేవలం ఒకే సామాజిక వర్గానికి ఆర్యవైశ్యులందరూ ఏకమై ఏకంగా 100 కోట్ల పై చిలుకు డబ్బులతో కుల, మత రహితంగా పేద వర్గాలందరికీ సేవలందిస్తున్న గొప్ప సంస్థ వాసవి క్లబ్ అన్నారు. ఆర్యవైశ్యులందరూ ఐకమత్యంగా ఉండి వాసవి క్లబ్లో చేరి తమ వంతు సహాయ సహకారాలందించాలన్నారు. వాసవి అమ్మవారి ఆశీస్సులతో పేద, మధ్య తరగతి వారందరికీ తమ వంతు సహాయ సహకారాలందించాలన్నారు.



ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గం ఏపీయూడబ్ల్యూజేఅధ్యక్షులుకొత్తమాసు శ్రీరామమూర్తి ని దుశ్శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అందరూ మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కొనియాడారు. ఈ కార్యక్రమం లో క్లబ్ అధ్యక్షులు ఓరుగంటిచెన్నకేశవరావు,కపలవాయిప్రసాదరావుసెక్రెటరీవందిరినరసింహారావు,చుందూరుహుసత్యనారాయణ,బచ్చురాజ్కుమార్,తిరివీధివెంకటనాగేశ్వరావు, మేడావెంకటలక్ష్మి,కారంపుడీ, దాచేపల్లి, తంగెడ,దుర్గి క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# విలువిద్య లో రజతపతకం సాధించిన సి అభినయ్



**- అభినయ్ ని అభినందించిన జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీ, ఏ ఆర్ ఎస్పీలు**
**- లక్కీరెడ్డి పల్లి వాసి కావడం తో అభినయ్ తల్లి తండ్రులకు అన్ని వర్గాల నుండి అభినందనల వెల్లువ**

లక్కీరెడ్డి పల్లి రిపోర్టర్, రాయచోటి నియోజకవర్గం,
జనసముద్రం న్యూస్, అక్టోబర్ 21
అన్నమయ్య జిల్లా లక్కీరెడ్డి పల్లి మండలం, అనంతపురం గ్రామం ఈడిగ పల్లి నివాసి అయిన




చింతమాని హరినాథ్, చింతమాణి ప్రసన్న కుమారుడైనటువంటి చింతమాణి అభినయ్ ప్రస్తుతం కడప నాగార్జున పబ్లిక్ స్కూల్ నందు ఏడవ తరగతి చదువుతున్నాడు చదువుతోపాటు, విలువిద్య నందు కూడా తర్ఫీదు పొంది, అక్టోబర్ 20న బెంగళూరులో జరిగిన సౌత్ జోన్ ఇండోర్ ఆశ్చరి ఛాంపియన్షిప్ లో ఆంధ్రప్రదేశ్ నుండి చింతమాని అభినయ్ కాంపౌండ్ విభాగం నందు రజత పతకం సాదించాడు చదువులతోపాటు



క్రీడారంగమునందు కూడాప్రతిభ చాటినందుకు కడప జిల్లా ఎస్పీ విష్ణువర్ధన్ రాజు, అదనపు ఎస్పీ ప్రకాష్ బాబు, ఏఆర్ అదనపు ఎస్పీ రమణయ్య సి అభినయ్నివారిఛాంబర్పిలిపించుకొని అభినందించి ప్రోత్సహించడం జరిగినది అభినయ్ తండ్రి అయినటువంటి హరినాథ్ కు బంధువుల నుండి, స్నేహితుల నుండి, రాజకీయ నాయకుల నుండి అభినందనలువస్తున్నాయనిసంతోషాన్నివ్యక్తపరిచాడు



## గాజింగం సత్తిబాబును ఘనంగా సన్మానించిన భూపతిపాలెం పూర్వపు విద్యార్థులు



గోకవరం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 21
గోకవరం సొసైటీ మాజీ చైర్మన్ గాజింగం సత్తిబాబును భూపతిపాలెం పూర్వపు విద్యార్థులు ఘనంగా సన్మానించారు. భూపతిపాలెం గురుకుల పాఠశాలలోవిద్యుత్ కు అంతరాయం ఏర్పడినప్పుడు విద్యార్థులు అంధకారంలో ఉండడంతో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు.వారి సమస్యలు పరిష్కరించాలని పాఠశాల చైర్మన్ గళ్ళ రామచంద్రరావు సొసైటీ మాజీ చైర్మన్ గాజింగం సత్తిబాబుకు తెలపడంతో వెంటనే స్పందించిన గాజింగం సత్తిబాబు సుమారు 2లక్షల50వేల రూపాయలతో విద్యార్థుల సౌకర్యం కోసం ఇన్వేటర్లు సమకూర్చారు. అది తెలుసుకున్న పాఠశాల పూర్వపు విద్యార్థుల ఆలోమీనియం అసోసియేషన్ అప్ ఎ.పి.ఆర్ స్కూల్ భూపతిపాలెం అధ్యక్షుడు రత్నాకర్ పిబి శ్రీనివాస్ వారి బృందం,ప్రిన్సిపాల్ బి.రవి చైర్మన్ గళ్ళ రాము, వైస్ ఛైర్మన్ రాజీవ్ ఆధ్వర్యంలో గాజింగం సత్తిబాబు ను పూలమాలలు శాలువా వేసి మెమోంటె అందించి ఘనంగా సన్మానించారు.
ఈసందర్భంగా ఆలోమీనియం అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో చదివిన ఎందరో విద్యార్థులు ఉన్నత స్థాయిలో వివిధ కేటగిరీలలో స్థిరపడిన పాఠశాల అభివృద్ధి కి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,
ఈ పాఠశాలతో ఏవిధమైన సంబంధం లేకపోయినా గోకవరం సొసైటీ మాజీ చైర్మన్ గాజింగం సత్తిబాబు విద్యార్థుల సమస్యను తన సమస్యగా భావించి 2లక్షల 50వేల రూపాయల ఖర్చుతో ఇన్వేటర్లు వేయించివిద్యార్థులకువెలుగులునింపారన్నారు.
ఆయనను గౌరవించుకోవడం పూర్వ విద్యార్థులగా మా బాధ్యత అన్నారు.

## ఖానాపూర్ నియోజకవర్గం లో ఘనంగా పోలీసుల అమరవీరుల దినోత్సవం



ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 21
పోలీసు అమరవీరుల సంస్మరణ దినం ప్రతి సంవత్సరం అక్టోబరు 21న జరుపుకుంటారు. భారత్–చైనా సరిహద్దుల్లోని ఆక్సయ్ చిన్ ప్రాంతంలో 16 వేల అడుగుల ఎత్తున రక్తం గడ్డకట్టే మంచు పర్వతాల మధ్యన ఉన్న వేడి నీటిబుగ్గ (హాట్ స్ప్రింగ్స్) అమర జవానుల త్యాగాలకు ప్రతీకగా మనమధ్యనిలిచిఉంది.దేశవ్యాప్తంగావిధినిర్వహణలో అసువులుబాసిన పోలీసులను స్మరిస్తూ, ప్రతి ఏడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినం గా పాటించడం ఈ పవిత్ర స్థలం నుంచే ఆరంభమైంది. మిలటరీ ఎత్తుగడలకు చైనా సరిహద్దులోని భారత భూభాలైన లడఖ్, సియాచిన్ ప్రాంతాలు కీలకమైనవి. సరిహద్దు భద్రతాదళం, ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీస్ వంటి ప్రత్యేక భద్రతాదళాలు ఏర్పడక ముందు సరిహద్దులను రక్షించే బాధ్యతను కేంద్ర రిజర్వు పోలీస్ ఫోర్స్ (సి ఆర్ పి ఎఫ్) బలగాలు నిర్వర్తించేవి. 1959 అక్టోబరు 21న డీఎస్పీ కరమ్ సింగ్ నేతృత్వంలో పంజాబ్ కు చెందిన 21 మంది సభ్యుల బృందం సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తుండగా, చైనా రక్షణ బలగాలు సియాచెన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో సీఆర్పీఎఫ్ దళం హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో దీటుగా ఎదురొడ్డి పోరాడింది. ఆ పోరాటంలో పది మంది భారత జవాన్లు ప్రాణాలను కోల్పోయారు. హాట్ స్ప్రింగ్స్ అంటే వేడి నీటిబుగ్గ అని అర్థం. కానీ భారత జవాన్ల రక్తంతో తడిచిన హాట్ స్ప్రింగ్స్ నెత్తుటి బుగ్గగా మారి పవిత్రస్థలంగా రూపు దిద్దుకుంది. ప్రతి ఏడాదీ అన్ని రాష్ట్రాల పోలీసులతో కూడిన బృందం ఈ పవిత్ర స్థలాన్ని సందర్శించి నివాళులు అర్పించడం ఆనవాయితీ....




## కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో టిడిపిపి నేత లావు శ్రీకృష్ణదేవరాయలు భేటీ

### పలు ముఖ్యమైన అంశాలపై హోంమంత్రి కి విజ్ఞప్తి చేసిన లావు



జనసముద్రంన్యూస్ అక్టోబర్21,
పల్నాడు జిల్లా, నర్సరావుపేట.
నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్శిటీ క్యాంపస్ లు వివిధ రాష్ట్రాల్లో ఏర్పాటయ్యాయని, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో కూడా ఇలాంటి ప్రతిష్టాత్మక సంస్థను నెలకొల్పాలని కోరారు. కాస్మోపాలిటన్ స్వభావంతో పాటు అభివృద్ధి చెందిన మౌలిక సదుపాయాలతో భారతదేశంలోని ప్రధాన నగరాలలో ఒకటైన విశాఖపట్నంలో కానీ,
అమరావతిని ప్రజా రాజధానిగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, పుష్కలమైన భూ లభ్యతతో పాటు, మరో ప్రధాన నగరమైన విజయవాడకు దగ్గరగా ఉన్న అమరావతిలో కానీ,ఎన్ఎఫ్ఎస్ యు క్యాంపస్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.
అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న బేడా (బుడగ) జంగం సామాజిక వర్గానికి సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం అభ్యర్థించారు.ఏపీరాష్ట్రసాంస్కృతిక,సామాజిక నిర్మాణంలో ప్రత్యేకమైన, సమగ్రమైన పాత్ర పోషిస్తున్న బేడా.. సంక్షేమ పథకాలు, విద్య, ఉపాధి అవకాశాలు, సామాజిక, ఆర్థిక అవసరాలనుతీర్చడానికిసమగ్రవిధానాన్నిరూపొందించాలని,,రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) కేటగిరీలో సరైన గుర్తింపు కోసం వారి డిమాండ్ లను ప్రాధాన్య ప్రాతిపదికన పరిశీలించాలని కోరారు.

## రైతన్న ల కోసం నీటిని విడుదల చేసిన టీడీపీ యమ్ యల్ ఏ

### కార్యక్రమం లో పాల్గొన్న యన్ డి ఏ కూటమి నాయకులు,కార్యకర్తలు



జనసముద్రం న్యూస్ అక్టోబర్ 21 ( పామిడి )
గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు, గుమ్మనూరు జయరాం మరియు తన తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు అందరు కలసి సింగనమల నియోజకవర్గం, పెనకచర్ల డ్యామ్ వద్ద గేట్లు ఎత్తి నార్త్ కెనాల్ కు నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ఈరోజు పెనకచర్ల డ్యామ్ నుండి నీటిని విడుదల చేయడం జరిగిందని, కచ్చితంగా ఎన్డీఏ కూటమి ఎప్పుడు ప్రజల పక్షాన నిలుస్తుందన్నారు.
రాబోయే రోజుల్లో రైతన్నల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు, తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన బిజెపి,ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు మరియు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి, మైనార్టీ నాయకులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు, అధికారులు సిబ్బంది హాజరుయ్యారు.

## సియం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జూలకంటి చిత్రపటాలకు పాలాభిషేకం




జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,
మాచర్ల, అక్టోబర్ 21.
పట్టణంలోని షరాఫ్ బజార్ లో గల శ్రీ విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో మొన్న జరిగిన రాష్ట్ర క్యాబినెట్ మీటింగ్ లో స్వర్ణకారులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు కు ఆమోదం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా స్వర్ణకారులందరూ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మాచర్ల శాసనసభ్యులు బ్రహ్మానంద రెడ్డి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది .
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ విశ్వబ్రాహ్మణ సాధికారిక సమితి రాష్ట్ర సభ్యులు సంబోజు వేణు, మాచర్ల నియోజకవర్గం సాధికార కమిటీ కన్వీనర్ తేనెపల్లి శ్రీనివాసచారి మరియు భాస్కరాచారి , పోకూరి కాశీపతి ,రవిబాబు, జిల్లేపల్లి కృష్ణ ,అప్పచారి ,బ్రహ్మాం, చెన్నూరు వెంకటేశులు విశ్వబ్రాహ్మణ సంఘీయులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ అతిథి గృహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జూలకంటి



జనసముద్రం న్యూస్, అక్టోబర్ 21,
పల్నాడు జిల్లా, మాచర్ల
మాచర్ల పంచాయతీరాజ్ అతిథి గృహాన్ని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సోమవారం పరిశీలించారు. అతిథి గృహంలోని గదులను ,ఫర్నిచర్లను క్షుణ్ణంగా పరిశీలించారు ఎలక్ట్రికల్ బోర్డులు సైతం సరిగా లేకపోవడంపై సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ గృహాలు సరైన మెయింటెన్స్ లేకపోతే ఎలా అని ప్రశ్నించారు.వెంటనే మరమ్మతులు చేపట్టి అందుబాటులో తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి కూడా ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

## తిరుమల కొండ పై మరోసారి హెలికాప్టర్ కలకలం



జనసముద్రంన్యూస్ అక్టోబర్21,
తిరుపతి జిల్లా, తిరుమల.
తిరుమల శ్రీవారి కొండ పై మరోసారి హెలికాప్టర్లు చెక్కర్లు కొట్టడం కలకలం రేపింది, సోమవారం ఉదయం స్వామివారి ఆలయ గోపురానికి దగ్గరగా హెలికాప్టర్ వెళ్ళింది, కొందరు భక్తులు గమనించి తమ మొబైల్ లో రికార్డు చేశారు. మరికొందరు భక్తులు టీటీడీ విజిలెన్స్ సిబ్బందికి ఫిర్యా దు చేశారు. హెలికాప్టర్ ఎక్కడి నుంచి వచ్చిందో అధికారులు ఆరాతీస్తు న్నారు. తిరుమల కొండపై సోమవారం ఉదయం హెలికాప్టర్ వెళ్లడం కలకలం రేపుతోంది. శ్రీవారి ఆలయం పరిసర ప్రాంతాలను నో ఫ్లైజోన్ గా ప్రకటించారు. కానీ తరచుగా తిరుమల కొండ మీదుగా విమానాలు, హెలికాప్టర్లు చక్కర్లు కొడుతున్నాయి. ఈ హెలికాప్టర్ ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్తుందనే విషయాలపై టీటీడీ అధికారులు ఆరా తీస్తున్నారు.
నో ఫ్లై జోన్ గా ఉన్న తిరుమల కొండపై హెలికాప్టర్ ఎలా వెళ్లిందనే విషయమై అధికారులు ఏవియేషన్ అధికారులతో మాట్లాడుతున్నారు.
ఆగమశాస్త్ర నిబంధనల మేరకు తిరుమల కొండపై నుంచిహెలికాప్టర్ వెళ్లకూడదు.
తిరుమల శ్రీవారి కొండ పైన సంచరించింది ఎవరన్నది తెలియవలసింది..

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram